THE ANDHRA PATRIKA, MADRAS

6 పేజీలు వెల 1 అణా.

వరదబాధితుల సహాయార్థం లండన్ విద్యార్థుల కృషి: నిధి వసూళ్లకు కమిటీ
—5 వ పేజీ

ఆంధ్రపత్రిక

రాజధానిని మార్చ ప్రయత్నిస్తే అసలు రాష్ట్రఉనికికే ప్రమాదం: నంద్యాలసభ తీర్మానం
—4 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40 సంచిక 213 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO బుధవారము 4-11-1953

ఐదేళ్ల ప్రణాళికలో చేర్చే చిన్న ప్రాజెక్టులపై ఆంధ్ర మంత్రివర్గ చర్చ

"రాష్ట్రం వచ్చీరాగానే ఆశించినవన్నీ అమాంతం నెరవేరుతవనుకోవద్దు"

ప్రజలకు గవర్నరు త్రివేదీ హెచ్చరిక

తెణుకు, నవంబర్ 2: "ఆంధ్రదేశంలో ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధిచేయడం అవసరమన్న సంగతి మనం మందరం గ్రహించాము వాటి అభివృద్ధికి శ్రద్ధాసక్తులతో కృషిచేస్తున్నాం అయితే, రాష్ట్రంవచ్చీ రావడంతోనే, మనం అనుకున్నవి, ఆశించినవీ, అమాంతం ఒక్కసారిగా నెరవేరుతాయనే పేరాసలు పెట్టుకోవద్దు అభివృద్ధి అంతా ఒక్కసారే సిద్ధించదు" అని రాష్ట్రగవర్నరు శ్రీ త్రివేదీ గారు యీ ఉదయం ఆంధ్రమునగ్స్ లిమిటెడ్ కంపెనీ వారి స్వాగతప్రశ్నానికి సమాధానమిస్తు చెప్పారు

"మూడవ గావాలి, మూడవ గావాలి అని రాష్ట్రం బలమూలలనుంచి, తప్పతిప్పులుగా విజ్ఞప్తులు వచ్చి పడుతున్నవి మూడవరాష్ట్రం యీ విజ్ఞప్తి పరంపరతో ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ప్రతి పనిచేయడం ప్రారంభిస్తే, అది ఏపని చేయలేక పోవడమే అవుతుంది. అభివృద్ధి అనే సమస్యను పరిణామ దృక్పథం నుండి పరిశీలించాలి ప్రతివ్యక్తీ కష్టించి పనిచేసే, పదేళ్లలో కావలసినంతవరకు అభివృద్ధి సాధించవచ్చు" అని గవర్నరు అన్నారు.

గవర్నరు త్రివేదీ, వారిసతీమణి శ్రీమతి కుసుమత్రివేదీ, పంచదార ఫ్యాక్టరీలవద్దకు రాగానే, కంపెనీ మేనేజింగ్ డైరక్టరు శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రభృతులు వారికి స్వాగతం చెప్పి పూలమాలలు వేసి, ఫ్యాక్టరీ ఆవరణలోకి తోడ్కొని వెళ్ళారు అక్కడ కంపెనీ తాలూకు డైరెక్టర్లు శ్రేయోభిలాషులు పి ఆర్ వి. కె రంగారావు, గుంటూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు పల్లి వీరభద్రరావు, జవ్వాది లక్ష్మయ్యనాయుడు గారలను గవర్నరు గారికి పరిచయం చేశారు హరిశ్చంద్ర ప్రసాద్ గారు స్వాగత పత్రం చదివి వినిపించారు పంచదార చెరుకుకు తక్కువధర నిర్ణయించినందున, వెల్లానికి ఎక్కువధర లభిస్తున్నందున, ఫ్యాక్టరీకి కావలసినంత చెరుకు లభించడం లేదని, అందువల్ల, ఫ్యాక్టరీ స్వయంగా వెయ్యి ఎకరాల భూమిలో చెరుకుపంట వేయాలని సంకల్పిస్తున్నదని యిందు నిమిత్తం 50 లక్షల రూ. ల ప్రభుత్వం ఋణంగా యివ్వగలదని ఆశిస్తున్నామని స్వాగత పత్రంలో పేర్కొన్నారు. పంచదార విషయంలో ఆంధ్రదేశం స్వయం సమృద్ధిమని, విదేశాలనుండి తక్కువ మొత్తం చేసే పంచదార దిగుమతి చేయకపోతే, పంచదార చెరుకుకు ఆంధ్ర పంచదార పరిశ్రమ ఎక్కువధర యివ్వగలదని తెలియజేశారు.

పంచదార చెరకు చేసే రైతు అపెడ్యోలు భూములపై పెత్తనాలు చేయకుండా, చెరకు పంటకు ప్రోత్సాహం మిత్వాలన్నీ ఫ్యాక్టరీకి చుట్టు ప్రక్కల ఆ పరిధిలో దూరంలోపున పంచదార చెరుకు పండించే అన్నిరకాల జాతులపై, ఒక్కసారి (సింగిల్) నీటి తీరువా విధించాలనీ, యిలా చేసినట్లైతే చెరకు పంటకు కావలసినంత ప్రోత్సాహం లభించగలదని సూచించారు.

ఫ్యాక్టరీలోని కార్మికులకు 150 ఇళ్లు కట్టి యివ్వాలని ఆలోచనలోవున్నట్లు తెలియజేశారు

శ్రీ త్రివేదిగారు స్వాగతపత్రానికి సమాధానంచెబుతూ, "ఈ స్వాగత పత్రంలో చాలాకష్టమైన అంశాలు పేర్కొనబడినవనీ వీటిలో కొన్ని ఆంధ్రప్రభుత్వానికి అతీతమైనట్టివనీ, అన్నారు పంచదార ఫ్యాక్టరీలు సరిగా పనిచేయాలంటే పుష్కలంగా చెరకు సప్లైఉండాలన్నమాట నిజమే-అయితే 50 లక్షల రూ. ల ఋణం కావాలన్నా, నిర్బంధంగా పొలం పండించి యివ్వాలన్నా, అవి సమస్యలు ఉత్పన్నమౌతాయి మిగతా రాష్ట్రాలలో పారిశ్రామిక పెట్టబడి సంస్థలు (ఫైనాన్షియల్ కార్పొరేషన్) ఉన్నాయి సూతిన ఆంధ్రరాష్ట్రంలో గాని, పరిశిష్ట జిల్లాలు రాష్ట్రంలో గాని యీమౌకర్యాలు లేవు నేను పంజాబులో గవర్నరుగా ఉన్నప్పుడు, యిలాంటి సంస్థను యేర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించి, ఆరుకోట్ల తీవ్రప్రయత్నం ఎర్పడినానంగా కోటరూ ల చేరు ధనంతో ఒక సంస్థను యేర్పాటు చేయగలిగింది ఇలాంటి సంస్థ కోసం మనవి ఢిల్లీలో ఏర్పాటు చేయడం సాధ్యమైనప్పటికి సంస్థకు ఉన్న పెట్టుబడి ద్రవ్యంలో సగభాగం, ఒక పరిశ్రమలో బంధింపబడి ఉండడానికి వీలేదు. పంచదార చెరకుపై పెట్టు విషయం మాకు తెలుసు బిలే ప్రస్తుతం ఆశిస్సు ఎలా ఉపయోగింపబడుతున్నదో మా త్రం తెలియదు మిల్లులు గూడా యీ శెస్సుక్రింద కొంత కొంత యిస్తున్నాయని, తెలుసు. ఈ డబ్బును పంచదార చెరకుపంటకి విస్తరణకు రవాణా సౌకర్యాల అభివృద్ధికి వినియోగించాలి"

"ఇక్కడ ఫ్యాక్టరీ యజమానులకు, కార్మికులకు మంచి బాంధవ్యం వున్నదని కార్మికులకు వసతి నిమిత్తం యిళ్లు నిర్మించదలచారని తెలుసుకొనుట సంతోషకరంగా ఉన్నది" అని గవర్నరు అన్నారు.

తరువాత శ్రీ త్రివేది, శ్రీమతి త్రివేది ఫ్యాక్టరీలోని, వివిధ భాగాలను బేబీ రెటరీని సందర్శించారు ఆ ప్రాంతంలో పంచదార చెరకు పంటను ఎదుర్కొంటున్న సమస్యలను గురించి, వ్యవసాయ డిమాన్స్ట్రేటరు కె. లక్ష్మీపతిరావుగారు వివరించారు

ఫ్యాక్టరీకి చెరకు సప్లయి చేసే రైతులకు వెంటనే డబ్బు చెల్లించివేస్తారా అని గవర్నరు అడుగగా, చెరకు యిచ్చిన వారంరోజుల్లోగా డబ్బు యిచ్చివేస్తున్నట్లు చెప్పారు. రైతులకు యివ్వవలసిన బకాయి యేమైనా ఉన్నదా అని అడుగగా లేదని గవర్నరుకు చెప్పారు.

కొత్తరకం రూపాయి నోటు

న్యూఢిల్లీ, నవంబరు 2: భారత ప్రభుత్వం రూపాయినోట్ల రంగును ప్రస్తుతం వున్న ఆకుపచ్చ రంగు నుంచి, తూమ్ర వర్ణానికి మార్చడానికి నిశ్చయించుకున్నారు

రూపాయి కాగితం రంగునైతే, ఈ రంగుకు మారుస్తారు గాని, డిజైను అవ్వి మామూలుగానే వుంటాయి

అఖిలభారత కాంగ్రెస్ మహాసభ

జనవరి 20 మొదలు 24 వరకు కల్యాణిలో

న్యూఢిల్లీ, నవంబరు 2: అఖిలభారత కాంగ్రెస వార్షిక మహాసభ పశ్చిమ బెంగాలులో కల్యాణి అనే చోట 1954 జనవరి 20 మొదలు 24 వరకూ జరుగుతుంది

ఈ సభనుగూర్చిన వ్యవహారాల నన్నింటిని పర్యాలోకనం చేయడానికి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం డిశంబరు 5, 6 తేదీలలో ఇప్పటి జరుగుతుంది

ఈ నెల 1 వ తేదీనాడు న్యూఢిల్లీలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు టెలిగ్రాఫు శతవార్షికోత్సవాన్ని ప్రత్యేకంగా తెయారుచేయబడిన పార్థివర్కుక టెలిఫోనువిధాన ప్రారంభించినప్పటి దృశ్యము.

"రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థకు ఇతోధికబలం చేకూర్చాలి"

అధ్యక్షుని ఎన్నిక తేల్చకుండా ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం వాయిదా

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, నవంబరు 28 విన్న మొన్న ఇక్కడ జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గసమావేశం పార్టీ నిర్వహణాత్మకవహారాలు పరిశీలించడానికి అప్పుడప్పుడు ఏర్పాటుచేయబడే సాధారణ సమావేశాలలో ఒకటని అంటున్నారు పార్టీనిర్వహణకు సంబంధించిన విషయాలు పరిశీలించడమే ఆ సమావేశం ఏర్పాటు చేయడంలో ముఖ్యోద్దేశమని అంటున్నారు పార్టీనిర్వహణలో లోపాలను గురించి, వివిధఆనుబంధసంఘాలు నెలకొల్పవలసిన అవసరం గురించి కార్యవర్గసభ్యులు, ప్రత్యేకాహ్వానితులలో ఎక్కువమంది ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థకు ఇతోధికబలం చేకూర్చాలనే ఆదుర్దా యీ సమావేశంలో పొల్గొన్నవారందరు ప్రకటించారు

అయితే తాను రాజీనామా ఇవ్వదలచుకున్నట్లు సూచిస్తూ మరొకర్ని అధ్యక్షస్థానాని కెన్నుకొనవలసిన అవసరం గురించి సంజీవరెడ్డిగారు వివరించారు అధ్యక్షులకు తెలియచేయడంతో యీ సమావేశకార్యక్రమంలో సూచనప్రాయంగా ప్రారంభమైంది అధ్యక్షుడవనుంచి సంజీవరెడ్డిగారు విరమించు కొనగోరుతున్నట్టు చాలామందికి ఇదివరకే తెల్సినప్పటికీ, అధ్యక్షస్థానానికి మరొక అభ్యర్థి పేరు సూచించడానికి వారు ఈ సమావేశానికి తయారై రాలేదు అయినా, అవసరంగా ఎన్నికల కోలాహలం ప్రారంభించేబదులు ఏకగ్రీవంగా అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలని అభిప్రాయం సభ్యులందరు ప్రకటించారట.

కర్నూలుమధ్యలో అధ్యక్షస్థానానికి కొత్తగా మరొకర్ని ఎన్నుకొనవలసిన విషయం పరిశీలనకు వచ్చినప్పుడల్లా శ్రీయుతులు కళా వెంకట్రావు, బెజవాడ గోపాలరెడ్డి, కలూరి చంద్రమౌళి గారల పేర్లు దృష్టిలో వుంచుకొనబడినట్లు తెలిసింది

కాంగ్రెసు పార్లమెంటు,మంత్రివర్గంలోను ఇతోధికంగా బలమైన స్థానాలు కొల్పి పెంపొందించాలనే ధోరణిలో చర్చలు జరిగినవి కాకలుతీరిన అనుభవంగల నాయకులలో ఒకర్ని అధ్యక్షస్థానానికి ఎన్నుకోవాలన్న అభిప్రాయం కొందరిలో కనిపించిందట మరికొందరు పాతపద్ధతిలో ఏకగ్రీవంగా అధ్యక్షుణ్ణి ఎన్నుకొంటే బాగుంటుందన్నారట ఇంతకూ ఈ సమావేశకార్యక్రమంలో కొత్తఅధ్యక్షుని ఎన్నికలేదు కనుక ఆ విషయాన్ని ఈ పార్టీ జరిగే సమావేశానికి వాయిదా వేశారు.

ఖారత సేనలకు ఆర్డినెన్స్ స్టోర్సు

మణిప్రాతిక పాళ్ళు దేశంలోనే తయారవుతున్న వైనం

శ్రీనగర్, నవంబరు 2 భారత సేనలకు కావలసిన ఆర్డినెన్స్ స్టోర్సులో మణిప్రాతిక పంకు భారత దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయనీ మిగతా పాళ్ళ భాగం విస్తారంగా కావలసినట్టిది కాదుకనుక వాటిని ఉత్పత్తి చేయడానికి తలపెట్టక దిగుమతి చేస్తూంటామనీ రక్షణ వ్యవహార మంత్రి మహా వీరత్యాగి అన్నారు భారత దేశంలో అనతి కాలంలోనే విమాన ఇంజను టాంకులు ఉత్పత్తి కానుంది మాకా అవుతు అన్నారు.

10 స్కీములనిర్మాణం విషయంలో కేంద్ర సహాయాన్ని అభ్యర్థించడానికి నిర్ణయం

ప్రాధాన్యక్రమ నిర్ధారణకు ఉపసంఘం? అంచు ధోవతులు, రంగుచీరెలు చేనేతకు కేటాయింపు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, నవంబరు 3 ఆంధ్ర ప్రభుత్వ మంత్రివర్గ ద్వితీయ సమావేశం నేటి ఉదయం 10 గంటలనుంచి 2 గంటలవరకు జరిగింది ముఖ్యమంత్రి ప్రకాశంపంతులు గారు అధ్యక్షత వహించారు. మంత్రులందరూ మంత్రివర్గ సమావేశానికి హాజరైనారు

పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, నిర్మాణాత్మకమైన పనుల విషయమై మంత్రివర్గం చర్చించింది భారత ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించడానికి 10 స్కీములను ఆంధ్ర ప్రభుత్వం ఎంచుకోవాలని నిశ్చయించారు.

మధ్యరకము, పెద్దవి ప్రాజెక్టులకు సంబంధించిన ఈ స్కీములను భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయదలచారు ఈ స్కీములు ఏది ముందు, ఏది వెనుక అనే విషయము నిర్ణయించుటకు ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించే విషయం ఆలోచనలో ఉన్నది

భారత ప్రాంతాలలో సాధ్యమైనంత వ్యవసాయ పదుపాయాలు కల్పించి అన్ని ప్రాంతాలు సంపత్కరమగా వుండేటట్లు చేయుటకు సర్వవసతులు కలుగజేయడం భారతప్రభుత్వం విధానమై వున్న సంగతి పాఠకులకు విదితమే

ఆహార మండలాలు

ఆంధ్రప్రభుత్వం ఆహారమండలాల పద్ధతికి వ్యతిరేకంగా భారతప్రభుత్వానికి అభిప్రాయం తెలిపినట్లు తెలుస్తున్నది

తిరువాంకూరు కొచ్చిన్ రాష్ట్రానికి అవసరమై యున్నందున ఆంధ్రప్రభుత్వం 10,000 టన్నుల బియ్యము 5000 టన్నుల వరిధాన్యము యిచ్చి సహాయ్యపడటానికి నిశ్చయించినది

ఆంధ్రలో మిగిలిపోయియున్న నిలవలను కొంత పంటలు అందకపూర్వం వెచ్చించివేయాలనే ఉద్దేశ్యం కూడా యున్నది

ఆహార విధానం

రాష్ట్రప్రభుత్వం ఏయే సూత్రాలు ప్రాతిపదికల ననుసరించి తన ఆహార విధానంమార్పు దిలుచుకొన్నదో తెలియజేయబడినదనుకొంటున్నారు. వచ్చేయేడు అనుసరించదగు ఆహారవిధానం గురించి ఈ సమావేశంలో మంత్రివర్గం స్థూలంగా పరిశీలించినట్లు తెలుస్తున్నది

క్షామప్రాంతాలకు సహాయం

క్షామప్రాంతాలలో ప్రజలకు సహాయ్యపడుటకు గంజికేంద్రాలు ఇంకా అవసరమై యున్నయెడల వాటిని డిశంబరు ఆఖరువరకు కొనసాగించేందుకు ప్రభుత్వం నిశ్చయించియున్నది.

ధోవతులు చీరెలు చేనేతకు ప్రత్యేకించాలి

అంచుధోవతులు రంగుచీరెల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకించాలని ఆంధ్రప్రభుత్వం భారత ప్రభుత్వానికి సూచించివున్నది.

గవర్నరు ప్రసంగంపై చర్చకు రెండురోజులు

కర్నూలు, నవంబరు 3: ఆంధ్ర శాసనసభా సమావేశంలో గవర్నరు ప్రసంగంమీద చర్చకు శనివారం నవంబరు 28, 30 వ తేదీలలో అవకాశం ఇవ్వబడుతుందని ఇక్కడ ఇవాళ తెలియవచ్చింది పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

గవర్నరు శ్రీ త్రివేదీ 24 వ తేదీ సాయంకాలం 5 గంటలకు ప్రారంభోపన్యాసం చేస్తారు

పాతపట్నం తాలూకాకు సమాజ వికాస కేంద్రం

విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 2: ఆంధ్రలో త్వరలో నెలకొల్పబడనున్న సమాజ వికాస కార్యక్రమ కేంద్రాలలో ఒకటి శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకాలో నెలకొల్పమని అధ్యర్థిస్తూ కాపవరపుట్టుడు ఎల్ లక్ష్మీణ దాసుగారు ప్లానింగ్ మంత్రి డి సంజీవయ్యగారి కొక విజ్ఞప్తి పంపించారు

పాతపట్నం తాలూకాలో వస్తు సంపద పుష్కలంగా వున్నదనీ, ప్రజలు కూడా ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా వున్నారనీ కూడా లక్ష్మీణదాసుగారు నేడు మంత్రి సంజీవయ్యగారికి సమర్పించిన విజ్ఞప్తిలో వున్నది

750 రైలు ఇంజన్ల కొనుగోలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 2 రైల్వేబోర్డు 100 కోట్లు ఖరీదుకు 750 రైలు ఇంజన్లు కొనుగోలు చేయబోతున్నదని, అవ్వడీ జర్మనీ, ఆస్ట్రియా, జపానులలోని కంపెనీలకు కొన్ని ఆర్డర్లు ఇవ్వడమైనదనీ రైల్వేల ఆర్థిక కమిషనర్ పి సి భట్టాచార్య తెలిపారు

యింతవరకూ జర్మనీకి పెద్ద ఆర్డరు ఇవ్వడమైనదన్నారు మిగతా దేశాలకిచ్చిన ఆర్డర్ల విషయం అయన చెప్పలేదు పూర్తినిర్ణయం అయ్యాక తెలుస్తుందన్నారు జపానులోని ఒక కంపెనీకి 75 ఇంజన్లకు ఆర్డరు ఇచ్చినట్లు తెలిసింది అక్కడే మరిరెండు కంపెనీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయన్నారు ఇంజన్ల సప్లయి నిమిత్తం రైల్వే అధికారులు ప్రపంచం అంతటినుంచీ టెండర్లు పిలిచారు సెప్టెంబరు 1-లోగా దాదాపు అన్ని దేశాలనుంచీ టెండర్లు వచ్చాయి. అక్టోబరు 7-నుంచీ సంభాషణలు ప్రారంభమయాయి. మరి 8 వారాలలో ఆర్డర్లన్నీ ఇస్తాయి వీటినుంచి కావలసిన ఇంజన్లన్నీ 1956 మార్చి 31-లోగా అందుతాయని అనుకొంటున్నారు.

1951-మార్చి 31-వ సంవత్సర ప్రణాళిక అమలు అరంభమైనప్పుడు భారత రైల్వేలకు మొత్తం 8200 ఇంజన్లు, 20,000 పాసింజరు బోగీలు, 2,02,000 సుమారు వాగన్లు వున్నాయి. వీటిలో ఇంజన్లలో 38%, బోగీలలో 36%, వాగనులలో 24% వాటి వయోపరిమాణం మీరిపోయినట్టిని పాదారణంగా ఇవి సలభయ్యేసినిండ్లు పని చేస్తాయి.

ప్రణాళిక మొదటి మూడేండ్లకాలంలో 769 ఇంజన్లను, 8800 బోగీలను, 32,800 వాగన్లకుమాత్రం ఆర్డర్లివ్వ గలిగారు ఈ మూడేండ్లలో వున్న పెట్టెలను కొన్నిటిని మూలబడచేయవలసి వచ్చింది ఇచ్చిన ఆర్డర్ల మీంజమురెండు మీ 81-వాటికి 390 ఇంజన్లు, 8000 బోగీలు, 19,500 వాగన్లు రైల్వేలకు అందాయి ఇంజన్లకు మన దేశంలోని చిత్తరంజన్, కాకారంపెనీలకి ఆర్డర్లివ్వడం, కొరియాయుద్ధం వచ్చాక ఈ కంపెనీలకు ఇండుకు కలవనీ (కాంపొనెంట్లు) కావలసినన్ని లభించకపోవడం మూలంగా ఇంజను లభించడంలో కొంత ఆలస్యం అయింది అందు చేత, ఈ సారి వీలైనన్ని ఇంజన్లను, బోగీలను సంపాదించాలనే పట్టుదలతో దేశంలో మాత్రమే కాకుండా పెద్ద పెద్ద ఆర్డర్లివ్వడానికి నిశ్చయించాము లోగడ చిత్తరంజన్, కాకారంపెనీల కిచ్చిన ఆర్డర్లు ఇప్పుడు సకాలంలో సరఫరా అవుతున్నాయి. ఇప్పుడు ఇవ్వబడుతున్నవి ఇంకా 400 కావలసివుంది. కనక మొత్తం 750 ఇంజనులు మేకరించ తలుస్తున్నాము ప్రస్తుతం ఈ రెండు కంపెనీలకు ఆర్డర్లు మాత్రమే ఇవ్వటంలేదు ఇదివరలో విదేశాలకు 169 ఇంజన్లకు ఆర్డర్లిచ్చాము కొన్ని పెట్టెలు విడిభాగ సహాయకార్యక్రమాలనుండి వస్తాయి. అని భట్టాచార్య తెలిపారు.

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీలో సంఘర్షణ

న్యూఢిల్లీ, నవంబరు 2: ఈశాన్య సరిహద్దు ఏజెన్సీప్రాంతంలో ఆబోర్ కొండజాతులవారికీ ఉద్యోగ బృందానికీ జరిగిన సంఘర్షణలో 70 మంది వరకూ చనిపోయినట్లు ఇక్కడ వార్త ఖరారుచేయగా తెలిసింది

ఈ 70 మందిలో చాలామంది ఉద్యోగబృందానికి తోడేరులుగా పల్లిన కొండజాతివారేనట. ఆ కొండజాతివారికీ ఈ కొండజాతివారికీ శత్రుత్వం తుండడమే ఈ సంఘర్షణకు దారితీసిందంటున్నారు.

గాయాతీలోని రెండు దినపత్రికలు ఇట్లా 70 మంది మరణించినట్లు పిల్లాంగుసుంచి వచ్చిన వార్తను ప్రకటించాయి. గాయాతీలో అధికారులు ఈ వార్తలను ధృవపరచ లేదు. ఏజెన్సీ పాలకవర్గం, ముగ్గురు చనిపోయారనీ, అస్సాం రైఫిల్స్ కెందిన ఆర్ డి సింగ్ అనే మేజరుపత్తా తెలియలేదనీ, బహుశా అతడుకూడా హతుడయే వుంటాడనీ తమకుధృవంగా తెలిసినట్లు విన్న ప్రకటించారు.

'కాశ్మీర్‌లోని భారత సేనను తరలించేది లేదు'

మహావీరత్యాగి ఉద్ఘాటన

శ్రీనగర్, నవంబరు 2: భారతదేశం తన సేనలను కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశ పెట్టలేదు కనక, వాటిని అక్కడినుంచి ఉపసంహరించవలసిన పని లేదని భారత దక్షిణ వ్యవస్థమంత్రి మహావీరత్యాగి ఇవ్వాళ ఇక్కడ అన్నారు

పంథ్యాపంలో మూడు రోజులపాటు పర్యటించిన త్యాగి పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతూ వారు వేసిన ప్రశ్నలకు ఈ దిగువ రీతిగా సమాధానాలిచ్చారు కాశ్మీర్ విషయంలో భారత, పాకిస్తానులు సమస్థాయిలో పరిగణింపబడానికి వీలులేదు కాశ్మీర్ భారతదేశంలోది అందుచేత కాశ్మీర్‌లో భారతసేన లుండెడం చట్టరీత్యా, రాజ్యాంగరీత్యా, నైతికంగా సమర్థనీయమైనట్టిది యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉభయపక్షాలూ దీక్షగా పాటిస్తున్నాయి. మేము మాట్లాడిన కొందరు పరిశీలకులు ఈ విషయాన్ని ఒప్పుకొన్నారు

భారతదేశ సైన్యం బ్రిటిష్ హయాములోవలె ఇప్పుడు జాతి భేదంమీద అధారపడలేదు ఆయా జాతులు ఆయా వృత్తిలో వుండాలన్న ప్రమేయం ఎంతమాత్రంలేదు అన్ని జాతుల వారినీ అందులో చేర్చుకొంటారు సుశిక్షణ యువకులకు ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వవలసిందిగా రిక్రూటింగ్ అధికారులకు ఉత్తరువు లిచ్చాము కాశ్మీర్‌లో ప్రాంతీయ సైన్యాన్ని ఏర్పరచడానికి శ్రద్ధ వహిస్తాము ఈ సంస్థాన జాతీయ సేనను భారత జాతీయ సేనకు అనుబంధించడానికి ఒప్పుకొన్నాము. కాశ్మీరీలను భారతదేశపు త్రివిధ సేనలలోనూ విరివిగా చేర్చుకోవలసిందని ఉత్తరువు లిచ్చాము కాశ్మీర్ లోకి ప్రవేశానుమతి పత్రాలు ఇవ్వడంలో వ్యవహారకొందను మితం చేసే విషయమై ఆలోచిస్తాము

రేపల్లె చేనేత సత్యాగ్రహం: 144 సెక్షన్

రేపల్లె, నవంబరు 2: రేపల్లె తాలూకా చేనేతకాంగ్రెసు వారు క్రిందటిసెల 30 వ తేదీనుంచి తాలూకా ఆఫీసు దెయిటు పాగింపుతున్న సత్యాగ్రహ వుద్యమంలో పాల్గొనడానికి నేడు అనేక గ్రామములనుంచి పలువురు చేనేత సాకిగ్రామములు ఇక్కడికి వచ్చారు ఈవిధంగా వర్ధంతో స్థానికి సభ మేజస్ట్రేట్ కేవరి సింగ్‌గారు తాలూకాఆఫీసునుంచి 200 గజాలలోగా ఎతలోగుమి గూడి రాదంటూ 144-వ సెక్షనుక్రింద ఉత్తరువులు

(2 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ అశ్వయుజ బు॥ త్రయోదశి
1953 నం॥ నవంబరు 4 బుధవారం
బు॥ త్రయోదశి సా॥ 7-37వ తె సా॥ 4-47
వర్జ్యం రా॥ 1-40 ల 3-26కు. అపరరాత్రి
వరకవతుర్థి అర్ధరాత్రం॥
బు॥ చతుర్థి అర్థరాత్రి 12 గంటవారం
గు॥ చతుర్థి రా॥ 9-36 చిత్ర సా॥ 7-25
వర్జ్యం రా॥ 1-34 ల 3-20 కు. దీపావళి

ఆంధ్రపత్రిక

ఒకరోజుకి మొదటిసారి పరమ యత్రియము తన కుటుంబానికి కగిన ఆ కొలంకు నమస్కరించుటకి తరాయనము పరమధర్మప్రదమగు కెంపు-(సుధాకరము)

శ్రీ విజయ సం॥ అశ్వయుజ బు॥ త్రయోదశి
బుధవారం

హితోక్తులు

రాష్ట్రావతరణతో లభ్యమైన హక్కులతోపాటు తమపై బడిన గురుతర బాధ్యతలను కూడా ఆంధ్ర ప్రజలు అవగాహన చేసుకోవడం ఎంతైనా అవసరం తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల పర్యటన సందర్భంలో గవర్నర్ శ్రీ త్రివేదీ ఈ విషయాన్నే పదేపదే ఉద్బోధిస్తున్నారు.

"కష్టపడి సాధించిన రాష్ట్రాన్ని ఆంధ్రులు సర్వతోముఖంగా అభివృద్ధి చేసుకోవాలి అత్యద్భుతమైన అభివృద్ధిని గాకపోయినా, పడిదుడుకులు లేకుండా నిఖరమైన అభివృద్ధిని సాధించినా చాలు. ఈ మాత్రపు అభివృద్ధినైనా చేకూర్చుకోలేకపోతే, ప్రత్యేక రాష్ట్రం కావాలని ఇన్నాళ్ళనుంచీ సాగించిన ఆందోళనకు అర్థం లేనిదిగా తయారవుతుంది," అని గవర్నర్ మొన్న నర్సాపురం పంచాయతీబోర్డు సమావేశానికి సమాధానం ఇస్తూ హెచ్చరిక చేశారు

"అభివృద్ధి పొందాలన్నదే ఆకాంక్ష ఆంధ్రులకు వున్నది గట్టిగా కృషిచేస్తే అభివృద్ధి చేకూరడం అసాధ్యం కాదు," అనికూడా శ్రీ త్రివేదీ తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు

ఒక మంత్రిగాని, గవర్నరుగాని, మరొక ఉన్నతోద్యోగిగాని మనమధ్యకు వచ్చినప్పుడు మనకోర్కెలను ప్రత్యేక విజ్ఞప్తుల రూపంలో వారికి సమర్పించి, ప్రభుత్వ సహాయాన్ని అభ్యర్థించడం పరిపాటిలయింది మనం సాగించదలచిన ఏ నిర్మాణ కార్యక్రమంలో అయినప్పటికీ ప్రభుత్వ సహాయాన్ని అభ్యర్థించే హక్కు మనకు లేకపోలేదు. కాని ఒక విషయం గమనించాలి "అయితే, మీ మనుకు మీ రేమి చేయకుండా చేతులు ముడుచుకొని కూర్చొని అన్నీ ప్రభుత్వమే చేసిపెట్టాలని కోరే హక్కుమాత్రం లేదు," అని శ్రీ త్రివేదీ ఖండితంగా చెప్పిన మాటలలోని అంతరార్థమే ఈ విషయం

ఈ మధ్య ప్రధాని నెహ్రూ ఒకానొక సందర్భంలో మాటలాడుతూ, గ్రామీణులు తమకు పాఠశాలశాలలనో, ఆస్పత్రి శాలలనో అసంఖ్యాకంగా సమర్పించే విజ్ఞప్తులపట్ల తమ హర్షాతిశయాన్ని వెల్లడిస్తూ ఇట్టి అభ్యర్థనలు ప్రజల అభ్యుదయకాంక్షకు నిదర్శనాలే అని అభివర్ణించారు

గవర్నర్ శ్రీ త్రివేదీ మాత్రం ఈ అభ్యర్థన లను స్వీకరిస్తూనూ, మింటూ మా తమ సంతోషాన్ని ప్రకటించడానికి బదులు, "మీరు చేయగలిగింది, చేయవలసింది ప్రభుత్వ సహాయాన్ని అర్థించడం మాత్రమే కాదన్న సంగతి మరువకండి...ఏదైనా అభివృద్ధి సాధించి మాపేరిచిట్లు యితే ఇలాంటి స్వాగత పత్రాలివ్వడంద్వారా కాకుండా ఎక్కువ సంతోషపెట్టిన వారవుతారు," అని హితవు చెప్పారు ఈ మాటలు గవర్నర్ శ్రీ త్రివేదీ పూర్ణ కార్యవాదిఅని నిరూపించడమేగాక ఆంధ్ర ప్రజలను కార్యోన్ముఖులను చేయడానికి ప్రబోధించేవిగా కూడా వున్నవని వేరే చెప్పవలసిన అగత్యం లేదు ప్రభుత్వ సహాయాన్ని అభ్యర్థించేముందు మన కార్యక్రమమేమిటి, అందులో అవసరంగా జరగవలసిన పనులేమిటి, స్థానికసహాయ సంపదలతో ఏయే పనులను ముందు స్వయంశక్తిపై ఆధారపడి కొనసాగించడానికి, వీలుంటుందనే విషయాలను తెల్సుకోవాలి లేకపోతే పెద్దప్లానులు వేయడం, ఏపనిని చివరకు సాధించలేకపోవడం జరుగుతుంది ఏపనిని ప్రారంభించదలచినా అధికభాగం స్వయం కృషిపై ఆధారపడి, కార్యాచరణకు దిగడం మంచిదన్న దే శ్రీ త్రివేదీ హితోక్తులలోని అంతర్యం

రెండు మూడేళ్ళలో విశాలాంధ్ర

అనంతశయనం అయ్యంగారి విశ్వాసం

హైదరాబాదు, నవంబరు 3: విశాలాంధ్ర నష్టే హైదరాబాదే దానికి రాజధాని కాగలదనీ, అయితే అది ఎప్పుడేర్పడు తుందంటే మాత్రం ఏమీ చెప్పలేకున్నాననీ, అయితే రెండేండ్లకు, లేదా మూడేండ్లకు అది ఏర్పడడం మాత్రం తప్పకుండనీ ప్రజాపతి డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు నిజాంపరాబాదు మునిసిపల్ కార్పొరేషనువారు తమ గౌరవార్థమై గావించిన విందు సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు తెలంగాణా ఎనిమిది జిల్లాలూ ఆంధ్రలో విలీనమయినాక కూడా విజయవాడో, గుంటూరో రాజధాని చేస్తే చేయవచ్చునని తెలంగాణా కార్యకర్తలు లేవదీసిన అనుమానపడుతున్నట్లు కనబడు తున్నదని కూడ ఆయన చెప్పారు అటువంటి భయం పడి పనవసరం లేదన్నారు. సర్వ సిద్ధమైన చక్కని హైద్రాబాదుండగా జాగెడెంతో విజయవాడను రాజధానిగా ఎవరు కోరుతారని అన్నారు గుంటూరు అంతే పైపెచ్చు రాజధాని నిర్మాణానికై బోలెడంత డబ్బు పారబోయడంలో అర్థంలేదన్నారు విశాలాంధ్ర కోసం ఆందోళన చేయవద్దన్నారు. ఇందువల్ల అవతలివారు మరింత బిగుసుకుపోయే అవకాశం కలదన్నారు.

భద్రతామండలిలో ట్రస్టీషిప్ చర్చ, తిరిగి వాయిదా

విషిన్‌స్కీ విమర్శ

న్యూయార్కు, నవంబరు 3: ట్రస్టీషిప్ గూర్చిన చర్చను సమితి కలాపాల భద్రతా సంఘం నేడు గూడా తిరిగి వాయిదా వేసింది గడిచిన రెండు వారాలలోను ఈ చర్చ ఇట్లా వాయిదాపడటం ఇది రెండోసారి.

ఈ సారి ఇది ఈ ట్రస్టీషిప్ పరిస్థితి పరిష్కారానికిగాను పశ్చిమరాజ్యాల మధ్య, ఇటలీ యుగోస్లావియాల మధ్య సన్నగా ఆపరోక్ష సమాలోచనల జరగడానికి వీలుగా వాయిదాపడింది

ఈ వాయిదా ప్రతిపాదనను గ్రీస్ ప్రతినిధి ఆరెస్టిస్ కైరు తీసుకురాగా పైషిఫ్కీ దాన్ని ప్రతిఘటించారు ఆదేకాక తాయన తిప్పు మరెవ్వరు గూడా ఈ చర్చలో మాట్లాడలేదు

పైషిఫ్కీ తిని ప్రసంగంలో అమెరికా గ్రీసుతో చేసుకున్న పరస్పర సైనిక సహాయ సమాధానాన్ని తీవ్రంగా విరోధించారు. 50 ఏండ్లుగా గ్రీసుమీద బ్రిటకాకు వున్న పలుకుబడిని అమెరికావారు కొట్టేశారని గూడా ఆయన పేర్కొన్నారు.

ట్రైస్టీ సమస్య విషయంలో ఇటలీ శాంతిసంధిని పక్షిరు రాజ్యాలవారు గణించడంలేదని, అటాంటక్ మండలాన్ని బలపరుచుకోడం కోసం దీన్ని ఉపయోగించుకోవాలని చూస్తున్నారని ఆయన ట్రస్టీషిప్ విషయమై మాట్లాడుతూ అన్నారు.

కవిత్వంలో నవ్యరీతులు

విద్యార్థి ఫెడరేషన్ సభలో శ్రీ నారాయణరెడ్డి ప్రసంగం

కర్నూలు, నవంబరు 2: కవితా ప్రజాస్వామ్యానికి అర్థం అయ్యేటట్టుగా ఉండాలి అంతమాత్రం చేత ప్రజా కవిత్వం అనేది తక్కువ స్థాయిలో ఉండాలని కాదు. సామాన్య ప్రజల మేధస్సును అరచవలసిన చదివి అర్థం చేసుకుని ఆనందించే స్థాయికి అభివృద్ధి పరచాలి" అని ప్రముఖ తెలంగాణా కవియిత్రి, కవి అయిన శ్రీ సి నారాయణ రెడ్డిగారు నిన్న ఉదయం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కర్నూలులో ప్రసంగిస్తూ చెప్పారు

ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కర్నూలు నిన్న ప్రారంభమైనది సభ ఉదయం రాధాకృష్ణ టాకీసు హాలులో విప్లవనిర్దయసభ జరిగినది పట్టిసు గోదావరి జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధి శ్రీ వి వీరాస్వామి గారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ నారాయణ రెడ్డిగారు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:— "అభ్యుదయ సాహిత్యంతో విద్యార్థి లోకానికి సంబంధం ఉన్నది విద్యార్థి లోకంలో అభ్యుదయ సాహిత్యం విస్తృతంగా ప్రచారం చేయడం కావని తెలంగాణాకు తిరిమ్మా ఆంధ్ర ప్రాంతంతో సౌహార్ద సంబంధం ఉన్నది. ఈ సంబంధం పెంపొందించేని దృఢతరం చేయడానికి సాహిత్యం ఒక మహాస్త్రం ఈ ఉభయప్రాంతాల ప్రజలు సమైక్యం కావడానికి సాహిత్యమే ఒక గొప్ప అంకితం కల్పిస్తుంది"

సాహిత్యంలో వచ్చిన విప్లవాలను గురించి చర్చిస్తూ నారాయణరెడ్డిగారు ఇలా అన్నారు:— "ఒకానొక కాలంలో ఒకానొక ఉద్యమం తలఎత్తి బలపడుతూ ఉంది ఒక యుగానికి శ్రీకృష్ణశాస్త్రిగారు ప్రతినిధి అయిన రచనలలో భావాత్మక్యత పిపాస ఉటిపడుతూ ఉంటుంది. కనుక నే అభ్యుదయ దృక్పథానికి అంకితమైన రచయితలు కూడా అయనను ఒకమహాకవిగా గుర్తించి గౌరవిస్తూ ఉంటారు 'మరో ప్రపంచం'తో త్రిపాఠీ జగతులో ప్రత్యక్షమయ్యాడు. అభ్యుదయ సాహిత్యం అయినతో నే ప్రారంభ మైనది. 'మరో ప్రపంచం' విశ్వాసజగత్తు కాదు. హృదయాలకు నిలయము, కల్మషానికి తావు లేని భూతిల స్వర్గసీమ అయిన నవ్య జగత్తుకు అదొక సందేశం

"ఏ ఉద్యమానికి అయినా అన్ని కాలాలలోను ప్రతికూలతకిట్టుల అడ్డుతగులుతూ ఉంటవని. తెలుగు సాహిత్యంలో మొదట విప్లవం లేవదీసినది నన్నయ అంతకుముందు తెలుగులో కవిత్వమే లేదని చెప్పకుచ్చు. అసలు తెలుగులో కవిత్వం వ్రాయడం నేమిటి అని అందరూ అనుకు పేరోజులు అని అట్టి కాలములో నన్నయ సైనికుడి భావములో ఉద్దండపండితుడైన నారాయణభట్టు సహాయంతో తెలుగులో కవనం అల్లనారంభించాడు.

"అతనివెనకే పాల్కురికి సోమనాథుడు కవి ద్విపదరచన పూనించాడు. అంతకు ముందు ద్విపదలో కవిత్వం లేదు సంస్కృతభాషలోని రచనలు ప్రజాపామరులకి పన్నిహితం కావు పాల్కురికి సోమనాథుడు ద్విపద పురాణం రచించి కవిత్వాన్ని ప్రజలకు సన్నిహితం చేశాడు.

"ఆతరువాత అభ్యుదయ రచనకానిచే ముందు అని కొందరి వాదన రచనా ఫణితిలో భావంలో ఖండనప్పుడు శ్రీ త్రిపురనేని తీసుకొనివారవడమును, కవిత్వంద్వారా విశ్వమానవ కల్యాణం ఆకాంక్షించి ఆ మహాతర లక్ష్యసాధనకు కృషి చేయడమును, ప్రజల సుఖదుఃఖాలు ప్రజల ఇతిబృత్తులు చూపడమే అభ్యుదయ సాహిత్యానికి గీటురాళ్ళు

"కేవలం కవితకుమాత్రమే అవసరం చేకూర్చు కవిత ఏనాటికీ అభ్యుదయ కవిత్వం కాజాలదు. మానవకళ్యాణం కోసం, క్రాంతిబాట దూసుకుపోవడం, అహింసాయుత విప్లవం తీసుకొనివారవడంకోసం కవిత ఉపయోగపడాలి, కవితకి ప్రజల ఆయుధం కావాలి, ప్రజా కవిత్వంఅనేది దేశకాల పాత్రలనుబట్టి మారుతూంటుంది.

"తెలంగాణాలో ఇదివరకు రచయితలే లేరు అక్కడ ఇప్పుడిప్పుడే సాహిత్యోద్యమం ప్రారంభమైనది ఈ సమయంలో తెలంగాణలో ఎవరు అభ్యుదయ రచయితలు ఎవరు కారు అని గీట్లు గీయగలిగిన స్థితిలో లేము మొదట ఎక్కువమంది రచయితలు సాహిత్య రంగంలో అడుగుపెట్టాలి

రచయితలు ఎక్కువైన కొలది వారిలోనుంచి ఒక మహారచయిత ఒక మహాకవి ఉద్భవించడానికి అవకాశం ఉన్నది. కవులు ధ్వజస్తంభాలవంటి వారు వారిలోనుంచి ఒక మహాకవి ఆవిర్భవిస్తాడు ఈవాడు తెలంగాణాలో కవిత్వాన్ని ప్రజాహృదయాలకు సన్నిహితంచేసి, కవిత్వం ఇచ్చే సందేశాన్ని వారి హృదయాలలోనికి చేరవేయ గలిగిన కవి దాశరథి"

అంతకుముందు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కయారిబాడ గోవిందరెడ్డి గారు సభికులకు స్వాగతం చెప్పారు.

లంకన్, నవంబరు 2: మూడుజన్ కాలజతి గా బాలు గూర్చి ఆంగ్లో-ఈజిప్షియన్ సమాలోచనలు అయిపోలేదని, ఇంకా ఆ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ రెండు దేశాలమధ్య జరుగుతూ వస్తున్నాయని బ్రిటిష్ విదేశాంగశాఖవారు ఒక ప్రకటనలో

మనస్తత్వ పరివర్తన ద్వారా విప్లవం

మానవుని దురాశను అరికట్టాలని ఆచార్యభావే ఉద్బోధ

మానస్ఫీర్, నవంబరు 3: 'ప్రస్తుత జీవిత విలువలను మారదప్పుడే నిజమైన విప్లవం సాధ్యమవుతుంది ఈ విలువలను మార్చగలవారు తత్వజ్ఞులు, ఋషులు గాని రాజకీయ నేతలు కారు. సాంఘిక వ్యవస్థ మారితే అస్తికి సంబంధించిన ప్రస్తుత చట్టాలు గూడా మారుతవి' అని ఆచార్య వినోబాభావే కరక్షుక్షేత్రంలోనాడు యిక్కడ ఉద్ఘాటించారు.

ఈ దిగ్గరలున్న పెద్దగ్రామంలో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ఆచార్యుడు ఇంకా ఇలా అన్నారు: కాదనాల మూలకంగా సంఘం మారటట్లయితే దేవుడు సంఘటన జరిగి వుండేది కాదు కాబట్టి వ్యక్తి ద్వారా అస్పృశ్యతా నిరసన యిప్పటికీ దేవుడు లో అస్పృశ్యులు దేవాలయంలోనికి ప్రవేశించలేని విప్పుడు పండాలు దౌర్జన్యం చేశారు

కాబట్టి సమాజద్వారా ప్రభుత్వం సాంఘిక వ్యవస్థ విప్లవం తీసుకుని రావాలని ఆశించి కూడదు సాంఘిక వ్యవస్థ ఎలా మారేది తెలియని వారుగా ఉన్నారు ప్రభుత్వం సంఘంలో అంతర్భాగము ప్రభుత్వశాసనాలు సంఘాభిప్రాయాలను ప్రతిబింబించేవిగా వుంటవి

తీసుకొచ్చిన ప్రస్తుత సాంఘిక వ్యవస్థలో కొన్ని మార్పులను రూపాయి అణా పైసాలలో లెక్క కడుతున్నారు. రాజ్యాధిపతి అందరికంటే ఉన్నత స్థానంలో వుండడం వల్ల అందరికంటే అతనికి యెక్కువ శక్తి యిస్తున్నారు ప్రజల ప్రధాన పేదరికపై అనురాగం వర్షించాలి అతని యెడల గౌరవము, మర్యాద చూపాలి అంతేగాని అతనికి యెక్కువ శక్తి యెందుకు యివ్వాలి?

కొన్ని మార్పులను రూపాయి అణా పైసాలలో నిలువ కట్టడం అసమంజసమని కూడా తోస్తున్నది. కామ రచించిన ఉక్తి హేతుత్వము గ్రంథాలకు పేయి రూపాయలు బహుమానం యిస్తే అది బహుమానం కాదని అవమానమని బాల్కీకి, తులసీదాసులు భావిస్తారు పర్యవసాయ సంఘ స్థాపన మే మన ఆశయము మన సత్తత్వంలో సంపూర్ణమైన మార్పు కలిగినప్పుడే సాంఘిక విప్లవాలు, ఆర్థిక విప్లవాలు వస్తవి

బహు సంఖ్యాకులు కొంగతనం చేయడంవలను కారణం శిక్షపడుతుందనే భయం కాదు. కొంగతనం చేయడం పాపమని సంఘం తలచడం వల్లనే ద్రవ్యం కూడ దొంగిలించడం గూడా కొంగతనం అని పాప కార్యమని ప్రజలు గ్రహించి నట్లయితే సాంఘిక విలువలలో కలిగిన తగ్గుదల ప్రభుత్వ శాసనాలలో ప్రతిబింబిస్తుంది మానవుని దురాశలను అరికట్టాల్సిన సమయం వచ్చింది.

ఇప్పుడు బహు భార్యాత్వమును ఖండిస్తున్నట్లుగానే రేపే 10 యెకరాల కంటే యెక్కువ భూమి తమ క్రింద ఆట్టిపెట్టుకున్నవాణ్ణి సంఘం ఖండించాలి ఈ ధోరణి యిదివరకే ప్రారంభమైంది. 'మీకు ఎంతభూమి వున్నది'అని నేను పెద్ద భూస్వాములను అడిగినప్పుడు వారు జవాబివి తక్కువ చేసి చెప్పుతున్నారు. తమ వద్ద చేరిన సంపదనుగూర్చి ధనికులు లజ్జపడుతూ ఆలోచించినట్లు యిదివ్యక్తం చేస్తున్నది క్రమేపీ ప్రజాభిప్రాయము సంపదను కూడ కొలవడానికి వీలుకుదురుతుంది

భూమిని పంచేవిషయం కాకు ఎట్టి ఆందోళన కలిగించడంలేదు, భూమిని పంచడానికి విశోబాభావే అవసరం లేదు కాలమే ఆపని చేస్తున్నది దాన్ని ఆపగల వాడెవ్వడూలేడు క్రమేపీ ఆధారపడి వుంటే సూతన సాంఘిక వ్యవస్థను సృష్టించడమే నా పరమాశయం."

ఆంధ్ర సిమెంట్ పనివారల సంఘం

ఈనెల 10 న లాంఛన సమ్మెచెయ్యాలని తీర్మానం

విజయవాడ, నవంబరు 2: ఆంధ్ర సిమెంటుకంపెనీ పనివారల సంఘ సర్వసభ్య సమావేశం కిందటి శనివారం ఇక్కడ జరిగింది కంపెనీ యాజమాన్యం తమ కనీస కోరికలను గురించకపోయినట్లయితే ఈ నెల 10 వ తేదీన ఒక రోజు లాంఛనపడమ్మె జరపాలని ఆ సమావేశంలో తీర్మానించారు

కంట్రాక్టుల పద్ధతిలో కార్మికులను నియమించేపద్ధతిని రద్దుచేయమనితాము యెన్నిసార్లు కోరినా యాజమాన్యం నిర్లక్ష్యం చేసూవచ్చినందుకు తమ అసమ్మతి తెలియచేస్తూ మరొక తీర్మానం చేశారు.

హాస్య ప్రదర్శనము

ఆంధ్రాభ్యుదయ సమితి తరపున నేటి 4-వ తేదీ సాయి 7 గం॥ సోందప్ప బాయాని వీధిలోని సౌందర్య మహాలులో హాస్య చక్రవర్తి వింతల వీరారెడ్డి గారిచే హాస్య ప్రదర్శనములు శ్రీ కోటిరావు గారి సమక్షమున జరుపబడను యస్. యస్. కృష్ణన్ గారు అధ్యక్షత వహిస్తారు

శబరిప్రాజెక్టు సత్వర పరిశీలన

గవర్నర్‌కు కళా వెంకట్రావు గారి విజ్ఞప్తి

అమలాపురం, నవంబరు 1 సుమారు రెండు లక్షల ఎకరాల భూమిని పారుచేయగల శబరిప్రాజెక్టు విషయమై వెంటనే పరిశీలనగాని పునః పరిశీలనగాని జరిపించాలని కోరుతూ గవర్నరు శ్రీ త్రివేదీకి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న యిక్కడ ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు ఈ ప్రాజెక్టుతో పాటు మరికొన్ని చిన్న స్కీముల గురించి కూడా పరిశీలన జరపాలని కోరారు అందులో యింకా యిలా వివరించారు

ధవళేశ్వరం ఆనకట్టకు కొంచెం పైన గోదావరిపై రెండుపాయలుగా చీలుతున్నది అమలాపురం, రాజోలు కొత్తపేట కాలువలతో 644 చదరపుమైళ్ల వైశాల్యంతో సెంట్రల్ డెల్టా యేర్పడినది అది అమలాపురం రెవిన్యూడివిజను ఇక్కడ అవగా అమలాపురం వద్ద సబ్‌జడ్జీకోర్టు, ప్రత్యేక సి డబ్ల్యు డి యింజనీరు కార్యాలయం కలవు వరిస్థానాయ 25 మైళ్లు ప్రవహించి బైపతీయం పాయలోకి చీలుతున్నది ఇక్కడ రాజోలు, కొత్తపేట కాలువలను వేరుచేస్తున్నది గన్నవరంవద్ద ఒక పెద్ద అక్విడక్టు వున్నది. ఒకరోడ్డు వంతెనకూడా కలదు అమలాపురం కాలువ కాలువనుంచి 11 గ్రామాలను కాపు మాయాయి ఒకటి వేరుచేస్తున్నది ఇక్కడకూడ ఒక అక్విడక్టు కలదు దీనినుంచి పోలవరంది విప్రాంతిభూములకు నీరు అందుతున్నది వరదపోయల జామునుని పారవలసిన అనేక అంకలు కలవు సెంట్రల్ డెల్టా ఎక్కువగా కొబ్బరితోటలున్నవి ఈ ప్రాంతాన్ని 'కోనసీమ' అని పిలుస్తారు "స్వర్గంకన్న గొప్పది" అని సంస్కృతపండితులు యీ పదానికి అర్థం చెప్పారు. దీని జనాభా 68 677 వ్యవసాయమే. అత్యధికసంఖ్యాకులవృత్తి మొత్తం జనులలోవున్న భూమి (సెంట్రల్ డెల్టా) 216150 ఎకరాలు, పొగులాయకైన ఒంజరు 16726 ఎకరాలు నీటివసతి 176667 ఎకరాలు వున్నది పెట్టపంట (మెదటిది) 47704 ఎకరాలు రెండవపంట ప్రతియేడాది మారుతూ వుంటుంది వివిధ పంటలు పండించు ఎకరాల మొత్తం పరిశీలిస్తే కేవలం 1 కి 88 సెంట్లుమాత్రమే భూమి వున్నట్లు కన్పిస్తున్నది.

ఈ యేడాది ఆగస్టు 5 నుంచి గోదావరికి నీరు రావడం ప్రారంభించి 15 కి బాగా పొంగింది పాలాపోట గట్లను ఎక్కబ్రాకినవి. ఇతర తోట్లలో, మొత్తం ప్రాంతమంతా సంబంధం తెగిపోయింది. వారం రోజులకుగాని బయట సహాయం అందలేదు 83599 పాకలు దెబ్బతిన్నవి 1870 యిళ్లు పాడైనాయి. మొత్తం 10,07,970 రూపాయలు సహాయంగా యివ్వబడింది 1,50,000 రూ॥ లు బుణం కింద ప్రభుత్వం (పక్కాయిళ్ళ యజమానులకు) 1652 బస్తాలు బియ్యం సప్లయి చేసి వుచిత భోజనాలు యేర్పాటు చేసింది. ఇంకా విశ్వవిద్యాలయ విద్యార్థులు, మున్నగువారు సహాయపడ్డారు గండ్లు పూడ్చబడ్డాయి పొలాల్లో మేటలు వేసిన యినుక తొలగింపబడలేదు వ్యవసాయశాఖవారు ఎరువులకుగాను సుమారు 8,20,150 రూ॥ లు, ఋణం యిచ్చారు రామకృష్ణ మఠం వారు గొప్ప సహాయం చేస్తున్నారు. వా అధ్వర్యాన శ్రీ కోనసీమ సహకార కేంద్ర బ్యాంకి, రాయలసీమ శ్రమదానివారణ సంఘాలు 6 చేల రూపాలు బిలువకు కొళ్ళం, బియ్యం, పంచిపెట్టారు క్రేమసహాయం (రాజమండ్రి) అమలాపురం వర్తకులు, తదితర సంస్థలు ప్రశంసనీయ కృషి చేసినవి. మూకొర్కెలు ఇలా విప్పిస్తున్నాము.

సెంట్రల్ డెల్టా యెక్కువగా ఇంకా ధాన్యం పండించగలదు అయితే నీటివసతి రెండు పంటలకు అవసరం తుపాను మనఆధీనంలో లేకపోయినా, వరద ప్రమాదం తప్పించవచ్చు. గోదావరిపైగాని దాని ఉపనదులపైగాని వరదప్రమాద నివారణకు "ఫ్లడ్ మోడలేటరు" నిర్మించాలి ప్రయోజనంగల రామపాదసాగర ప్రాజెక్టు పూర్తయితే కలిగే లాభాలను ఆలోచించకపోవడం శోచనీయం

కృష్ణానదికన్న గోదావరిలో నీరు ఎక్కువ మిలువుతుంది అయినా కొత్తయిత్రిగడ ప్రాజెక్టు యేదీ నిర్మించబడలేదు రాజమండ్రికి 60 మైళ్లలో కడుపునదిపై ఒక ప్రాజెక్టు నిర్మాణం గురించి 1986 లో పరిశీలన జరిగింది. గాని ఆయ్యే ఖర్చుపై 2% మాత్రమే అదనంగా కాగలదని అందుకు వేయబడుటచే పూర్తి వివరాల పంగతి యిక ఆలోచించలేదు తిరువాతి పరిశీలనలో పెండింగు యింజనీరు కోరికపైపూర్తి పరిశీలనకు పుత్తిన్ లివ్వబడినవి కాని కొంతకాలమైన తర్వాత రామపాదసాగర ప్రాజెక్టు అలోచనలో వున్నదనీ, అది నిర్మిస్తే, శబరీ ఆనకట్టమునిగిపోతుందనీ తెలియచేశారు ఖోస్లా కమిటీవారు రామపాదసాగర ప్రాజెక్టు కష్టమనీ, అందుకని 150 మైళ్ళు అవతల గోదావరిపై లేదా ఇంద్రావతిపై ఒక రిజర్వాయరు కావాలనవని సూచించారు దాని ఖర్చు ఎక్కువ రూ॥ 11 కోటనీ, ఆయ్యేఖర్చుపై 2% మాత్రమేఅదనంగా కాగలదనీ పేర్కొన్నారు కాని సుమారు 8, 4 [illegible]

హైడ్రో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయడమే గాక 4% బాధ్యమైతే యింకా 6% కూడాఅదనంగా పండించగలదు కనుక అనుభవజ్ఞులైన ఇంజనీరుచే పునః పరిశీలన చేయించాలనీ, దీనితో పాటు ఇలాంటివి మరికొన్ని స్కీములను పరిశీలన జరపాలనీ విజ్ఞప్తి చేస్తున్నాము.

గోదావరిగట్టు పెంచడంతో పాటు (ఫ్లడ్ మోడరేటర్ డాం) 'వరదల నివారించుకట్ట' నిర్మించడం అవసరం ఏనుగుపల్లి, బాదిలంక, పలంపుర్రుల వద్ద వరదగట్లలో ఖాళీలయేర్పడినవి నీటినివారిచేసి పెందకొల్వ, ముక్కోళ్వరం గట్టుకొల్వలపై అటు పోటు లాకులు నిర్మించాలి, ఇవన్నీ చేస్తే 26% అదనంగా ధాన్యం పండగలదు

ప్రస్తుత ఆర్థికస్థితిదృష్ట్యా నీటివసతి అందిన ప్రతిఎకరానికి (ఉభయగోదావరులలో) 3 జాయిదాలపై 80 రూ॥ ల వంతున (నిరాళంగా) మొదటి పంట నీటితీరున వసులుచేసి రెండవ పంట నీటి తీరున 15 సంవత్సరాలకు చెల్లించాలని సూచిస్తున్నాను కొంత ఋణంకూడా వసూలుచేయవచ్చు

అలమూరువద్ద వంతెన నిర్మాణానికి అనుమతించారు కాని సమీపాన విషయమై నిపుణులలో భేదాభిప్రాయాలు వచ్చినవని, అందువలన ఆలస్యమయింది వెంటనే దీన్ని ప్రారంభించాలి

వరద బాధితులకు యితోధిక సహాయం అందాలి పొలాల్లో యినుక బుల్‌డోజర్లతో తొలగించాలి పోయిన చేతు గ్రామాలకు గ్రాంటు అవసరం తిక్కాపి ఋణాలు వెంటనే మంజూరుచేయాలి బాయింటు పట్లా దార్లకుకూడ సహాయంజరగాలి లంక పొలాల అజమాయిషీ వరదలు అలరులోగా జరగాలి. ఉదారంగా తిమిషన్ యివ్వాలి."

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం అన్ని అంశాలను పరిశీలించవచ్చు"

—నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 2 "రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమస్యపై భారతీ ప్రభుత్వము నియమించబోయే సంఘానికి దానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి సూచనలు చేసే అధికారం ఉంటుంది ఆసూచనలపై నిర్ణయం చేసే అధికారమంటుకు పార్లమెంటుకు ఉంటుంది" అని ప్రధాని నెహ్రూ పార్లమెంటుసభ్యుడు సర్దార్ అజిత్ సింగ్‌కు వ్రాసిన ఒకలేఖలో వివరించారు

పంజాబీ భాషారాష్ట్ర నిర్మాణం పరిశీలించదగిన సమస్యేఅయితే అసంఘానికి దాని ప్రతిపాదించవచ్చునని నెహ్రూ సూచించారు ఉపవాసాల బలప్రభుత్వం తనవిధానాన్ని మార్చుకోబోదని ఆయన ఉద్ఘాటించారు

నెహ్రూ అజిత్ సింగ్‌ల ఉత్తర ప్రత్యుత్తరాలు పేడిక్కడ రియాసత్-ఇ అకారీదళ్ కార్యాలయం వారి చేత ప్రకటించబడ్డవి

జాతేదార్ సంపూరణ్‌సింగ్ అనే వ్యక్తి పంజాబీరాష్ట్రంకోసం ఆమరణాంతం ఉపవాసదీక్ష చాగించ సిద్ధముగా ఉన్నట్లు అజిత్ సింగ్ తన లేఖలో తెలియజేశారు

ప్రధాని కార్యదర్శి అజిత్ సింగ్‌కు జవాబిస్తూ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం తనఇష్టం వచ్చిన కార్యక్రమం ప్రకారము ఇష్టంవచ్చిన పద్ధతిలో పనిజరుపుకోవచ్చునని, దానికి ప్రభుత్వ ఆటంకమేమీ వుండదనీ తెలియజేశారు.

పాక్ రాజ్యాంగ పరిషత్తునుంచి కాంగ్రెస్‌పార్టీ నిష్క్రమణ

ప్రాతిపదిక సిద్ధాంతాల చర్చలో ఇక పాల్గొనేదిలేదని స్పష్టీకరణ

కరాచీ, నవంబరు 3: నిర్ణయాలకు రావడంలో అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు నేడు పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు సమావేశంనుంచి వెడలిపోయారు

కాంగ్రెసుపార్టీ నాయకుడు సుదేశ్ దత్ర చటోపాధ్యాయ వెడలిపోవడానికి ముందు సభలో ఒక ప్రకటన చేసూ 'ఇస్లాము రాజ్యాంగ' మని పదే పదే ప్రస్తావించడం, దానికి అనవసర ప్రాధాన్యమివ్వడం తామీ సభలోవుండడం నిరుపయోగమనిపించే వాతావరణం కలిగిస్తోందన్నారు ఇప్పటివరకూ జరుగుతున్న తంతు మా స్థానే హిందూ అల్పసంఖ్యాక వర్గానికి ప్రాతినిధ్యం వహించే మేము ఇక తీవ్ర వహారలో పాల్గొని ప్రయోజనం లేదనిపిస్తోంది అందుచేత మా పక్షం యికమీదట ప్రాతిపదిక సిద్ధాంతాలపై జరిగే చర్చలలో పాల్గొనరాదని నిర్ణయించింది అని ఆయన అన్నారు.

చటోపాధ్యాయ ప్రకటన ఈ విధంగా వుంటే: భాగ్యవశమ పూర్తిగా సుస్థిరమే అత్యంత విచారంతో మేము తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ ఒక ప్రకటన చేస్తున్నాము హిందువులమైన మేము ఈదేశ జనాభాలో నూటికి పాదాపు 14 మంది చొప్పున వున్నాము మేము పాకిస్తాను పౌరులము పాకిస్తానును సర్వసం వదలతో కూడిన ప్రజాస్వామ్య ఆధునిక రాజ్యంగా రూపొందించడానికి ఇచ్చిన మేము కాంక్షిస్తున్నాము కాని ఇటీవలి ధోరణి, సభా వ్యవహారాలూ మా కందరికీ ఆశాభంగం కలిగించింది. చర్చలో స్వజాతి సిద్ధాంతం పదే పదే పేర్కొనబడింది అధికసంఖ్యాకులైన ముస్లిములు కొర

స్వచ్ఛందసేవా సంఘాలు ముందుకు వచ్చి రాష్ట్రాభ్యుదయానికి కృషిచేయాలి

ఎన్ని ఎక్కువ సంఘాలుంటే అంత ఎక్కువగా దేశ గౌరవప్రపత్తులు పెరుగుతాయని గవర్నరు ఉద్బోధ

తణుకు, నవంబరు 2: "వివిధ రంగాలలో స్వచ్ఛందంగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేసే సేవాసంఘాలు ఎంత ఎక్కువగా ఉంటాయో, అంత ఎక్కువగా రాష్ట్రస్థితి, గౌరవప్రపత్తులు పెరుగుతాయి ఈ సేవాసంఘాల సంఖ్యా బలాన్ని బట్టి, ఆయా దేశంయొక్క జవసత్వాలనైనా తెలుసుకోవచ్చు" అని రాష్ట్ర గవర్నరు శ్రీ చందూలాల్ మాధవ లాల్ త్రివేదిగారు యీ ఉదయం యిక్కడ బాలసరస్వతీ స్త్రీ సమాజంవారి స్వాగతోపన్యాసానికి సమాధానమిస్తూ చెప్పారు

మూర్రేరు వ్యవసాయ పరిశోధన క్షేత్రాన్ని గవర్నరు దంపతులు సూచన జాటి పర్యటన కార్యక్రమం ప్రారంభించినది. మూర్రేరు వ్యవసాయక్షేత్రానికి వచ్చినందుకు మూడరంగా మూర్ధన్యతలో గోరింటాలవద్ద మంచెటి లాక్ష్మణ్ణాయుడుగారు, పాలకొల్లువద్ద జాల్లి వెంకటరావుగారు, మూర్రేరువద్ద గాన విద్వాంసులగారు పూలమాలలు వేశారు. మూర్రేరు వ్యవసాయక్షేత్రం వద్ద, వ్యవసాయక్షేత్రం మూడరంగా ఎం. వెంకటరావుగారిని గవర్నరుకు పరిచయం చేశారు. తరువాత గవర్నరు గారికి, వ్యవసాయ పరిశోధనా కేంద్రం పలుచోటా చూపించారు.

మూర్రేరు వ్యవసాయక్షేత్రం విస్తీర్ణం 50 ఎకరాలు. కేవలం పరిపాలనపరిశోధన నిమిత్తం యీ క్షేత్రం యేర్పాటు చేయబడింది. ఇందులో 25 ఎకరాల మేరలో కొత్తరకాల వరి పైరు కనిపెట్టి, పెంచడానికి మిగతా 25 ఎకరాలలో, మామూలు రకాల వరిపైరులు పెంచి రైతులకు విత్తనాల పప్పులు చేయడానికి విలువైనంత బయటున్నవి. కచ్చి ఎలుకలు కరిగోతుల నూడా మామూలు కర్రకు బదులు కనిపెట్టి పట్టి పట్టి పంచాయతీలోని పంక్తిగా కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందుకు అభినందనీయం.

మేము ఎక్కడికి వెళ్ళినా ఆంధ్రదేశంలో పంచాయతీ బోర్డులు ఎలా పని చేస్తున్నాయో విచారించి తెలుసుకొంటున్నాము. పంచాయతీ బోర్డుల పరిపాలన బాగా నున్నదని అన్నిచోట్లా ఒకమాదిరి లేదు. ఆంధ్రదేశంలో మాదిరి 90 పంచాయతీలు పక్రమంగా పని చేయడం లేదని, 10 మాత్రమే బాగా పని చేస్తున్నవని అనధికారికుడైన ఒక పెద్ద ఉద్యోగి నాతో చెప్పారు. ఇది విని విశ్రాంతిపోయాను బయటకు యిందులో సత్యం ఉండదని మొదటో అనుకున్నాను. తరువాత అనధికారికుడైన అధికారిని యీ విషయమై విచారించాను మాటికి 60 పంచాయతీలు పరిశీలించి చెప్పారు. అందు లేని పెనుగొండ పంచాయతీ బోర్డులాంటివి మాడడం తిట్టించి నప్పుడు పంతోషకరంగా ఉంటుంది బోర్డుతరఫున సమర్పించిన వ్యాసగత పత్రాన్ని బట్టి యీ పంచాయతీబోర్డు పరిపాలన పక్కగా సంతృప్తికరంగా ఉన్నట్లు విశదమౌతున్నది రాష్ట్రం లోని పంచాయతీ బోర్డులన్నీ, మంద కొడి తరాన్ని అదిలి ఉన్నాయంటే ప్రజాసేవ చేయాలి పంచాయతీ బోర్డులన్నీ పార్టీకక్షులకు నిలయాలవి చెడు పేరు పోగొట్టుకోవాలి పంచాయతీ బోర్డులు ప్రజలలో పలుపంపం లేకుండా గా. పంచాయతీ పట్టణాల గూడా ప్రజలే ప్రజలనుండి ఎన్నుకో బడిన ప్రతినిధులే ఏ పంచాయతీ బోర్డులో సైన పార్టీకక్షులున్నాయం టే ఆ పంచాయతీబోర్డు ఉన్న గ్రామ ప్రజల్లో పార్టీకక్షలుంటుటకు అందుకు కారణం గ్రామంలోని ప్రజలందరికీ, కావలసిన నీతిపరిజ్ఞాన లోపాన్ని బట్టి పంచాయతీబోర్డు పక్కగా కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందుకు అభినందనీయమైనది

ప్రకటన

గుంటిన వారాయణమూర్తిగారి పెద్ద కుమారుడు వెంకట్రాజు చెర స్తిరాస్తులు మాకు విడిచిపెట్టుకొని కుటుంబముతో విజయనగరము నుండి వెళ్ళిపోయినారు. గనుక ఆతని ఏవ్యవహారములతో తండ్రి గారికి సంబంధము లేదు ఎవ్వరైనను అప్పులు యిచ్చినచో దాని వాళ్లే బాధ్యులు

జి నారాయణమూర్తి

ప్రకటన

ఇందుమూలముగ ప్రకటన చేయునదేమన ఇప్పుడు అరోనిలో నివసిస్తున్న కామదాస్ వింతెగారు (వింతెమొద్దె కుమారుడు) 21-9-53 తేదీ నుండి (1) మెస్సర్సు వింతెవూంతా అండ్ కో., బొంబాయి, మరియు (2) వింతెవూంతా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి వారి సర్వినుమంది బాలిందుకొనియున్నారు పదకు రాందాస్ వింతెతనైన తెల్పిన కంపెనీల తరపున ఎట్టి వ్యాపారము చేయుటకుగాని, డబ్బు తీసికొనుటకుగాని, ఏవిధముగనైనను వ్యవహరించుటకుగాని ఎట్టి అధికారములేదు

హైచ్ యస్ దూర్వాస్ రావు,
బి ఎ., బి ఎల్,
1, మెస్సర్సు. వింతెవూంతా అండ్ కో., బొంబాయి మరియు 2 వింతెవూంతా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి తరపు అడ్వకేటు అదోని, 31-10-1953

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తల నూనె

దాని జాణ్యత, సువాసన సాటిలేనివి పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రత్యేకమైనది

●

వేడి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద సీసాలు ఎక్కడి దొరుకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎస్. జేకాయగాండర్ & కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.

సర్వ జన ప్రియమైన
దయాల్ ఇంక్
(రిజిస్టర్డు)ను
ఎల్లప్పుడు వాడుడు
అన్ని రంగులు కలముల కు అత్యుత్తమమైన సీరా సర్వవిధములకు మేలైన సీరాలకు
దయాల్‌బాగ్ ఇంక్ ఫాక్టరీ,
కాకినాడ

నారసింహ లేహ్యము

బంగారు వేర్పబడినది మేహము, వీర్యక్షయ, నిస్సత్తువ, శుక్ల నష్టమును పూరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని గలిగించు పరమప్రయోజనము—30 తులు డబ్బరు 3-4-0 పోస్టేజి 15 అణా. వి.పి.డి.కంపెని, "ఆయుర్వేదమహాజనం" పెరిగేపల్లి, నెల్లూరు జిల్లా.

54 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డు)
సత్యమేవ చర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి, గ్యారంటీచికిత్స
కేసులకు అతీతము
రెడ్డి అండ్ కో., గాజులపురం
మూలపేట పోస్టు (వయా) తణుకు

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం నియమించే కమీషన్

కాంగ్రెస్ తీర్మానాలను పురస్కరించుకొనే పని చేయగలదని బల్వంతరాయ్ అభిప్రాయం

రాజకోట, నవంబరు 1: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణగురించి విచారించేందుకు భారత ప్రభుత్వం నియమించనున్న కమీషన్ తమపనిని హైదరాబాదులో కాంగ్రెసు చేసిన తీర్మానాలను దృష్టిలోనుంచి కాంగ్రెస్ కార్యదర్శులు బల్వంతరాయ్ మెహతా అన్నారు.

ఆకమీషన్ పరిహద్దు నిర్ణాయక సంఘం అనడం పరికొదనీ, దాని పరిశీలించేది పరిహద్దుల పద్ధతి కాక, అవసరమైనప్పుడు రాష్ట్రాలను భాషాధారంగా పునర్వ్యవస్థీకరించే విషయమై దేశంలో గల విభిన్నాభిప్రాయాలనుకూడా మెహతా అన్నారు.

ఏమైనప్పటికీ కమీషన్ ఏమేమి పరిశీలించాలో నిర్ణయించేది భారత ప్రభుత్వమనీ, అటువంటి కమీషన్‌ను వేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందువల్ల ఇక ఈ విషయమై తీవ్రమైన వాద ప్రతివాదాలు అవసరపరమనీ భాషారాష్ట్రాలు కోరేవారు ఇకమీదట పరస్పర సంప్రతింపులు ప్రారంభించి కమీషన్‌కు స్పష్టమైన సూచనలు చేయడానికి పన్నాళ్లు కావాలనీ మెహతా అన్నారు.

సుజరాత్, సౌరాష్ట్ర, కచ్చి, రాజస్థాన్, మధ్యభారత్‌లను కలిపి ఒక పెద్దరాష్ట్రం ఏర్పరచాలని ప్రయత్నం వున్నదా అని అడగగా, లంభరంగా ఇట్టి చర్చలు జరిగాయనీ, అవిమాడా, చారిత్రక సంఘటనమూలంగా ఒక రాష్ట్రంగా ఏర్పడివున్న ప్రస్తుత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఏవిధంగా చేయడమూ అన్నదానికి సంబంధించినంతవరకే జరిగాయనీ అయన అన్నారు.

'కర్ణాటక రాష్ట్రంకోసం ఆందోళన ప్రస క్తేలేదు'

హుబ్లీ, నవంబరు 1: కర్ణాటక రాష్ట్రంయొడల భారతప్రభుత్వ దృక్పథంవల్ల ఇక ఆ రాష్ట్ర నిర్మాణం కోసం ఆందోళన జరపాలన్న ప్రసక్తే లేదనీ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప అన్నారు. పత్యాగ్రహాలు, ఉపవాసాలు అవసరమనీ, అందరూ ఐకమత్యంతో లక్ష్యసాధనకు నిర్మాణాత్మకంగా కృషి చేయాలనీ ఆయన అన్నారు

బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్ర

అహ్మదాబాదు, నవంబరు 1: బొంబాయి నగరాన్ని ఏర్పడిలో యే మహారాష్ట్ర ప్రాంతంలోకి చేర్చాలని ఎస్ వి గాడ్గిల్ అన్నారు.

సాహిత్య పరిషత్తువార్షిక సమావేశంలో బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్ర ఏర్పరచాలనే తీర్మానాన్ని బలపరుస్తూ గాడిల్, 'మా అమ్మ మా అమ్మేనని రూఢి చేసుకొనేందుకు ఓట్లు అక్కరేదు' అన్నారు. 'ఈ మాటను నేను బాధ్యతను పూర్తిగా గుర్తించే బహిరంగంగా చెబుతున్నాను' అని కూడా అయనన్నారు తీర్మానంలో బాగమూరు ఇడంబడికపట్లకు అమోదం పెల్లడించారు. బొంబయిని సంయుక్త మహారాష్ట్ర 'లక్ష్మి' అని పేర్కొన్నారు 300 మంది ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని అమోదించారు

పంజాబీ రాష్ట్రంకోసం ప్రాయోపవేశం

న్యూఢిల్లీ, నవంబరు 1 పంజాబీ రాష్ట్రంకోసం కూడా ప్రధానమంత్రి నెహ్రూ ఇంటిముందు ప్రాయోపవేశం చేయతలపెట్టిన పెప్సూ-రి యూనిటీ అకాలీదళ అధ్యక్షుడు జస్టిస్ పంపూరణసింగ్ రామన్‌సు ఈ ఉదయం ఢిల్లీ శివార్లలోని ఒక రైల్వేస్టేషన్లో అరెస్టుచేశారు

ఈయనతో, ఈయన అనుచరులు పలుగురికి ముందు ఢిల్లీలో ప్రవేశించరాదని ఉత్తరువులు అందచేశారు వారు వాటిని పాటించ నిరాకరించినందున వారందరినీ అరెస్టుచేశారు

ఈయనకే ఈ ప్రయత్నాన్ని విరమించ చేయ జానికి తాను చేసిన యత్నం విఫలమైందని అఖిలభారత భాషారాష్ట్ర మహాసభ అధ్యక్షుడు డాక్టరు లంక సుందరం గారు గతరాత్రి పాటియాలాలో చెల్లడించారు. ప్రభుత్వం నియమించే కమీషన్ లూ రాష్ట్రంగురించి సమగ్రంగా విచారిస్తుందని ప్రధానమంత్రి నెహ్రూ పార్లమెంటు సభ్యుడైన సర్దార్ అజిత్ సింగుకు వ్రాసిన లేఖను పురస్కరించుకొని ఈ పని మానవలసిందని సుందరంగారు సింగుకు చెప్పారట. దళకార్యవర్గం ఆ లేఖలోని అంశాల అంతరార్థాలనూ, సుందరం, అజిత్ సింగ్‌లతో నెహ్రూ ప్రవర్తనాల పరాంశాలను చర్చించారు.

'పంజాబు ప్రజలకు క్షేమంకాదు'

పంజాబీరాష్ట్రం ఏర్పరచకపోతే రాష్ట్రప్రజలకు క్షేమంకాదని కోరుతూ

భారత-చైనా మిత్రమండలి

విజయవాడలో యేర్పాటు

విజయవాడ, నవంబరు 1: భారత చైనా మిత్రమండలి (విజయవాడ శాఖ) ఈమధ్యాంధ్రలం రామమోహన గ్రంథాలయంలో జరిగిన ఒక సమావేశంలో ఏర్పాటుచేయబడింది సమావేశానికి శ్రీ పాటిబండ మాధవశర్మ గారు అధ్యక్షతవహించారు. సమావేశకర్త శ్రీ టి కె విశ్వనాథంగారు ప్రసంగిస్తూ మండలి ఆశయాలను వివరించారు. డిసెంబరునెలలో భారత దేశం రాయన్న చైనా సుహృద్భావ సంఘంవారిని ఆంధ్రదేశపు ప్రధాన నగరమైన విజయవాడనుగూడ దర్శించ వలసిందిగా తాము ఆహ్వానించినట్లు చెప్పారు.

మాధవశర్మగారు ప్రసంగిస్తూ 3500 సంవత్సరాలక్రితం ప్రారంభమయిన భారత చైనాదేశాల వైజ్ఞానిక, సాంస్కృతిక సంబంధాలు అప్పుడప్పుడు తెగిపోవటం సంభవించిందని, ఇప్పుడు అవకాశం వచ్చిందగనుక వాటిని పునరుద్ధరించవలసిన బాధ్యత మనపైన వున్నదనీ అన్నారు. రెండువేల సంవత్సరాల క్రితం భారతదేశం నుండి బయలుదేరిన బౌద్ధభిక్షువు కాశ్యప మాతంగుని అనంతరం బౌద్ధమతం ఈ రెండు ప్రాచీన దేశములమధ్య మూలబంధంగా పుంటున్నదని, దాని ఫలితంగా భారతీయ జ్యోతిష శాస్త్రం, గణిత శాస్త్రం, శిల్ప, చిత్రకళ చైనాదేశంలో అనుకరింపబడుతూ వచ్చినవని ఆయన చెప్పారు ఇంతకాలంగా వుండి కాలం గడిచిన కొద్దీ అప్పుడప్పుడు తెగిపోయి పునరుద్ధరింపబడుతూ వచ్చిన ఈ రెండు దేశాల సంబంధాలను పునరుద్ధరించడం చాలా సులభమైన పని అని కూడా ఆయన అన్నారు.

తరువాత పాటిబండ మాధవశర్మగారు అధ్యక్షులుగ, గుడివాడ రామారావు, శ్రీమతి పోలింగర్ గారలు ఉపాధ్యక్షులుగ శ్రీ టి కె విశ్వనాథం, కాసరనేని గోపాలకృష్ణయ్యగారలు సంయుక్త కార్యదర్శులుగ శ్రీయుతులు రాధాకృష్ణమూర్తి, గద్దె పూర్ణచంద్రరావు, మిక్కిలినేని వెంటేశ్వరరావు, యం వెంకటేశ్వరరావు, తాతినేని సూర్యనారాయణ, కాట్రగడ్డి శ్రీనివాసరావు, మల్లాది ఫణిభూషణరావు, ముక్కామల్లి పేరయ్యశాస్త్రి, పరుచూరు కోటేశ్వరరావు, కొప్పరావూరు సత్యనారాయణ జాస్తి భాస్కరరావు పాన్నం వీరరాఘవయ్య, యస్. వి కృష్ణయ్య ఏ ఆర్ కే శాస్త్రి, చిరంజీవిరావు, యం ఏ సత్తార్ ఏ వి సుబ్బరావు, వెల్లంకి సుబ్బారావుగారలు కార్యవర్గ సభ్యులుగా సంఘం ఏర్పాటు చేయబడింది

యలమంచిలి తాలూకాలో వ్రాజెక్టులు

యలమంచిలి, అక్టోబరు 30 తాలూకా కృషి కార్యకర్తల సమావేశం శ్రీ పప్పల బాపిరాయుడుగారి అధ్యక్షతనను సమావేశమై రాయలసీమవలెనే ఎట్టి పాకశాలలేక వెనుకబడిఉన్న ఈతాలూకాలో కారద, వరహా, కొనురులోని ప్రాజెక్టుల నిర్మించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతూ యీవిషయమై ఒక యిత్రగేషన్ మహాసభ జరపాలని తీర్మానించారు నిర్వహణగా చెరకు పండించాలనే ప్రభుత్వ ఉత్తర్వును నిరసిస్తూ ధార్లపూడి పందదారులు బాటాదార్ల పద్ధనుంచి తెచ్చిన అప్పుకు వాటా 1 శిలిటన్నుల చెరకుమాత్రమే తీసుకొని, యితరత్రా తెచ్చిన అప్పుక్రింద చెరకును చెల్లముగా తయారుచేసి అమ్ముకొనుటకు అనుమతించాలని కోరాలని తాలూకా సంఘాన్ని యేర్పరిచారు శ్రీయుతులు యర్రా వెంకటరావు అధ్యక్షులు, బాసుమంత్రి కోదండరావు ఉపాధ్యక్షులు, పిళ్లా కన్నయ్య నాయుడు కార్యదర్శి

టన్ లో జరిగిన అఖిలపక్ష మహాసభ తీర్మానించింది

అందుకు బదులు ప్రస్తుత తంజావూరు రాష్ట్ర పరిహద్దులను విస్తరించి విశాల తంజావూరును ఏర్పరచి అన్ని విధాలా బాగుంటందనీ, అది బాధ్యం కాకపోతే పంజాబ్ పెప్సూ, హిమాచల ప్రదేశ్ మీరట్ డివిజన్లలోని పంజాబీ తరప్రాంతాలను చేరిరాష్ట్రం చేయడమే ప్రస్తుత పరిస్థితులలో సుస్థిరమనీ కూడ తీర్మానంలో కోరారు అయితే ఈతడపటి సూచనకు ఈ మహాసభలో పాల్గొన్న కమ్యూనిస్టులు ఒప్పుకోలేదు

ఈమహాసభను బోగడ పంజాబు మంత్రిగా వుండిన పండిట్ శ్రీరామశర్మ ఏర్పాటుచేశారు కాసవ సభ్యులు మౌల్వీ అబ్దుల్ ఘని, కిదార్ బాన్ సైగాల్, ప్రజాసోషలిస్టు, జన సంఘ్, కమ్యూనిస్టు, హిందూ మహాసభ జనుండారీలను పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

చైనా-జపాన్ వాణిజ్య ఒప్పందం

ఆటంకపరచవద్దని అమెరికాకు జపాన్ విన్నపం

హాంకాంగ్, నవంబరు 2: గడచిన గురువారంనాడు పెకింగులో సంతకాలు జరిగిన చైనా-జపాన్ వాణిజ్య ఒప్పందానికి అడ్డంకులు కెప్పవద్దని జపాన్ వాణిజ్య కార్యనిర్వాహకాధ్యక్షుడు కైషాబాషీ చేసు విజ్ఞప్తి చేశారు జపాన్ సుముఖతకు ఆసియా దేశాలలో వ్యాపారం అత్యవసరమనీ, దీనిని అమెరికా ఆటంకపరిస్తే అది ఉభయదేశాల మైత్రికి విఘాతం కలిగిస్తుందనీ ఆయన హెచ్చరించారు

జపాన్ రక్షణసైన్యం

జపాన్ 'జాతీయరక్షణ బలగం' ప్రత్యక్ష దురాక్రమణను మాత్రమే ప్రతిఘటిస్తుందని ప్రధాని యోషిదా చేసు టోక్యోలో ప్రకటించారు. ఇదివరకు ఈ సైన్యం దురాక్రమణకు జరిగే పరోక్ష దర్యటను ప్రతిఘటిస్తుందని మాత్రమే చెప్పబడ్డది.

ఇండోచైనాలోని ఫ్రెంచి సేనలు

తొలగిస్తే పారతంత్ర్యమేనని విట్నాంకు నిక్సన్ హెచ్చరిక

పారిసు, నవంబర్ 2: "ఇండోచైనా నుంచి ఫ్రెంచి సేనలన్నీ తక్షణం నిష్క్రమించాలని కోరటం సులభమే అయితే దీనివల్ల సంపూర్ణ జాతిపత్రం శాశ్వతంగా తమకు సంక్రమిస్తుందని ఇటువంటి కోరికలు కోరే జాయకులు గ్రహించాలి మీరు స్వతంత్రులు కాదలచుకుంటే, మీ దేశంలోనే కమ్యూనిస్టులతో మీరు పోరాడాలి ఇందులో మీకు 'సహచరులు అవసరం' అని ఆయన అన్నారు

స్పెయిన్‌లోని అమెరికన్ సేనలకు ఆటం ఆయుధాలు

మాడ్రిడ్, నవంబరు 2: స్పెయిన్ ప్రభుత్వం అంగీకరించే పక్షంలో, స్పెయిన్‌లో ఉన్న అమెరికన్ బలగాలకు ఆటం బాంబులు సప్లయి చేయబడతవని అమెరికా వైమానిక శాఖ మంత్రి హెరాల్డ్ టాల్బట్ పేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

స్పెయినుకు శిక్షణ విమానాలను, జెట్ విమానాలను ఇచ్చి, స్పెయిన్ విమాన బలాన్ని పాధ్యమైనంత త్వరలో బలపరచాలని తాము ఉద్దేశిస్తున్నట్లు కూడా టాల్బట్ తెలియచేశారు

కలకత్తా విలేఖరులపై అత్యాచారం

ముఖ్యమంత్రికి న్యా॥ ముఖర్జి నివేదిక

కలకత్తా, నవంబరు 2: జూలైలో ట్రాం బస్సు ఆందోళన సందర్భంలో పత్రికా విలేఖరులమీద పోలీసుల అత్యాచారాన్ని గురించి విచారణ చేసిన న్యాయమూర్తి శ్రీ పి బి ముఖర్జీ నేడు తమ నివేదికను ముఖ్యమంత్రి శ్రీ డా॥ బి సి రాయ్‌కి సమర్పించారు

నేపాల్ మంత్రివర్గ చేరడానికి నేపాలీకాంగ్రెస్ ఆమోదం

ఖట్మాండు, నవంబరు 2: నేపాల్ మంత్రిమండలిలో బాబ్బుష్టాలను గ్రహించి అందులో చేరడానికి నేపాలీకాంగ్రెసు కార్యవర్గం ఆమోదించినట్లు ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ బి పి కోయిరాలా నేడు ప్రకటించారు

పంచదారపై ఎక్సైజ్ పన్ను రద్దు

న్యూఢిల్లీ, నవంబరు 2 పంచదార మీద తాతుఅదివరకు తానువిధిస్తూ వస్తున్న అదనపు ఎక్సైజుపన్నును రద్దుచేస్తూ నేడు భారతప్రభుత్వం వారు ఒక ప్రకటనచేశారు

ఈ పన్నును ప్రభుత్వం 1952 సంవత్సరంలో విధించింది ఇదిమణుక్కి-రూపాయి చొప్పున విధించబడింది ఇప్పుడు పందదార ధరను యింకా తగ్గించవలసిన నీలుగా ఆ పన్నును ప్రభుత్వం రద్దుచేసి వేస్తున్నది.

రాజధానిని మార్చడానికి ప్రయత్నిస్తే రాష్ట్రం ఉనికికే ప్రమాదం వస్తుందట

నంద్యాలబహిరంగసభలో తీర్మానం: సర్దారుజిల్లా నాయకులపైరాయలసీమప్రముఖులఅభాండాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

నంద్యాల, అక్టోబరు 31: "ఆంధ్ర రాష్ట్ర సభ్యులు అధికసంఖ్యాకులు శ్రీ బాగు ఒడంబడిక ప్రకారమున్నూ, చెన్నపట్టణ ప్రాంతాను పభివృద్ధి పరచు శుద్ధేశ్యంతో మున్నూ కర్నూలు పట్టణమును ఆంధ్రరాష్ట్ర రాజధానిగా నిర్ణయించి, ప్రారంభించియున్నారు కాని గుంటూరు విజయవాడ ప్రాంతమునందే రాజధానిని నెలకొల్పవలయునని కోందరు పార్శ్వపరత్వముతో కుట్రలు పన్నుతూ కర్నూలు నుండి రాజధానిని మార్పించుటకు అన్నివిధముల ప్రయత్నించుచుండుటను యీ సభవారు తీవ్రముగా గర్హిస్తున్నారు ఇట్టి ప్రయత్నాలవల్ల ప్రాంతీయ దురభిమానాల రెచ్చిపోయి రాయలసీమ యందంతట తీవ్ర అసంతృప్తి విజృంభించి, కడప ఆంధ్ర రాష్ట్రం ఉనికికే ముప్పుకలుగునని ప్రజాజాయపులను, రాసవ సభ్యులను యీ సభవారు హెచ్చరిస్తున్నారు" అంటూ మెప్పు బుధవారం సాయంత్రం స్థానిక పీపుల్సు అసోసియేషన్ ఆవరణలో ప్రజాస్వామిక పక్షాల ఆధ్వర్యమున జరిగిన బహిరంగ సభలో ఏకగ్రీవముగా తీర్మానం చేశారు ఆంధ్ర రాసవసభ్యులు (స్వతంత్ర) శ్రీ నుల్లు సుబ్బారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కాదర్ బాద్ వరసింగరావు పంతులుగారు పుష్పవనిస్తూ ప్రస్తుత అవధిపం రిత్యా రాయలసీమ వాసుల మోసము చేయు అంతరంగికోద్దేశ్యములో శ్రీబాగు ఒడంబడికను పృష్ఠించి సర్కారు జాయకుల ప్రచారము జేసియున్నట్లుగా తెలిసివచ్చినదని, రాయలసీమ ప్రాంతవాసు సర్కారు వారులు వలస ప్రాంతముగా జేసుకొనవుండిరని, రాయలసీమ వాసులు అప్రమత్తులై, సర్కారు జాయల స్వార్థక్రీడల నిరోధించవలసి యున్నదని కర్నూలు నుండి రాజధాని మార్పును అన్ని విధముల యెదుర్కొనవలసినదని హెచ్చరించారు

తదుపరి పార్లమెంటు సభ్యులు (స్వతంత్ర) శ్రీ రాయపం శేషగిరిరావుగారు పుపన్యసిస్తూ, యింకెవరకును ప్రచారముజేసిన ఒడంబడికలను కాలదన్ని సర్కారు జిల్లాలజాయపులు తమ నిజాయితీకి కళంకము దెచ్చుకొన్నారు మిగతా అన్నిప్రాంతముల కంటెను కర్నూలు రాజధానికి అన్ని విధముల యోగ్యమైయున్నది అని అన్నారు కొందరు కాసవసభ్యులు దినదినమునకు రాజధానివిషయమై అభిప్రాయములను మార్చుకొంటున్నారని ఖండిస్తు "రెండు పాల్కలు పొంప్రదాయపు పనసకాకి కెక్కింపగా కొక్కటే, గండా మెండి శిఖండిబండలకు, లెక్కలే లేని పాల్కలకడా!" అని విమర్శించారు. "ప్రజాస్వామిక పద్ధతిని అధికసంఖ్యాకులు నిర్ణయించిన రాజధానిసమస్యను తియగదోడి, ప్రాంతీయ వైషమ్యములు పెంచుట మనజాతికి అపకారకరము. రాజధానిని మార్చి యింకనూ సర్కారు వాయకులు పట్టుబట్టినచో, దాని నెదుర్కొనుటకు అన్నివిధముల రాయలసీమ వాసులు సన్నద్ధులు కావలసియున్నది శ్రీ పంతబ్రెడ్డి, ప్రకాశంపంతులు, తెన్నేటి విశ్వనాథంగార్లు కర్నూలు రాజధానిని నిల్పుటకు తప్పక కృషిచేసి సాధించెదరని" అన్నారు. ప్రతిభలు, పార్శ్వపరులు, కర్నూలును మార్చి అబద్ధప్రచారము జేయుచున్నారని అంటూ, రాయలసీమవారు సర్కార్ల ప్రాంతంలో తిరిగి యీ ప్రచారంలోని అంతర్యాన్ని ప్రజలకు విశదపరచాలని, కర్నూలును స్వయముగా చూచిన ప్రతి ఒక్కరూ కర్నూలే రాజధానికి యోగ్యమైనపట్టణమని చెప్పారని శ్రీ శేషగిరిరావుగారు తెలియజేశారు

"మన సీమ" పత్రికాసంపాదకులు శ్రీ నిజర్ల వెంకటసుబ్బయ్యగారు పుపన్యసిస్తూ, ఆంధ్రరాష్ట్రావతరణోత్సవ సందర్భమున జేసిన సర్కారువారు తెలుగు కర్నూలుల రాజధానికి తగినదనియను అనుకూల అభిప్రాయమును నెలబుచ్చియున్నారనియు, రాజకీయ, ఆర్థిక పార్శ్వపరులు మాత్రము వ్యతిరేక ప్రచారము చేయుచున్నారని రాయలసీమ అభ్యుదయమునకు కృషి చేయుచున్నట్లుగా నటించుచుండిన రంగారావు జాతీయ, అంతర్జాతీయదృష్టిని విడనాడి, రాయలసీమవాసులకు ద్రోహమును దలపెట్టి, కర్నూలునుండి రాజధానిని మార్పించుటకుచేయు ప్రయత్నము చేస్తున్నారని చెప్పారు. "తన పరస్థితులు కృతిమించినచో, రాయలసీమప్రాంతము ఆంధ్రరాష్ట్రమునుండి పనిచేయు భారతిరాజ్యాంగముందలి "సి" క్లాసు పీటుగా నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వమువారిని కోరి అందుకు అవసరమైన శ్రమలు, అందోళన చేసి, రాయలసీమవాసులు దానిని సాధించవలసియుండునని" హెచ్చరించారు

అనంతరము శ్రీయుతులు పుమూరి రాజా, దాసరి పక్కిరన్న గార్లు కర్నూలు రాజధాని మార్పును ప్రతిఘటించి ఉంటుందని అంటూ తమ వ్యసంచారు.

శ్రీయుత తోగర్పటి శంకరశాస్త్రిగారు తీర్మానమును ప్రతిపాదించగా, శ్రీ కోడి వరసింహంగారు బలపర్చారు తీర్మానము యేకగ్రీవముగా జామోదింపబడెను యీదినుక తీర్మానములు గూడా ఆమోదింపబడెను.

"ప్రస్తుత రాజధానిని మార్చివట్లయిన తీవ్రముగా ప్రతిఘటించుట కున్నూ, ప్రజాస్వామ్య వ్యతిరేకుల కుట్రలను భగ్నము చేయుటకు ఆంధ్రలోని అన్ని ప్రజాస్వామ్యపక్షాల జాయకులు, ముఖ్యంగా రాయలసీమ ప్రజలు పెనుకాడక, పదుంబిగించి కృషిచేసి, అవసరమైతే ఎట్టిత్యాగాలకైనా పెనుదీయరని రాజధానిమార్పు తలపెట్టు పెద్దలు గ్రహించాలని యీసభవారు హెచ్చరిస్తున్నారు".

"రాజధాని మార్పును ప్రతిఘటించుటకుగాను ఆంధ్రలో గ్రామగ్రామాన సమావేశములు జరిపి, తీర్మానములు చేసి భారత, ఆంధ్రప్రభుత్వాలకు పన్నూ, రాసవసభ్యులకున్నూ, పంపాలని బోధన ప్రజాస్వామ్య రాజకీయపక్షాలవారిని, రాయలసీమ ప్రజలను యీసభవారు కోరుతున్నారు."

అదినుంచి రాయలసీమలో రాజధాని వుండాలని ఘోషించిన రంగారావు ప్రస్తుతము బాపైఖరి మార్చుకొని రాయలసీమయందు నెలకొల్పిన రాజధానిని మార్పింప ప్రయత్నించుచుండుటను యీసభవారు తీవ్రముగా ఖండిస్తున్నారు.

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కడ్డం సుబ్రహ్మణ్యంగుప్తగారి బందవాలతో సభ ముగిసినది.

గుంటూరులోని ఉర్దూ ట్రైనింగు పాఠశాల

పునఃప్రారంభించాలని విజయవాడ ముస్లిం యువకుని విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 29 విజయవాడ ముస్లిం యువజన సంఘ సమావేశం నిన్న సాయంత్రం జనాబ్ మహమ్మద్ షరీఫ్ బాషాబ్ గారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రరాష్ట్రశాసన సభలో అల్పసంఖ్యాకవర్గాలకు ప్రత్యేక ప్రాతినిధ్యము కలుగజేయుటకు వీలగా ఆజ్ఞాంగమును మార్చాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు ప్రస్తుతము కర్నూలులో నున్న ఉర్దూ ట్రైనింగు స్కూలు అందరికీ అందుబాటులో లేనందున పర్కారుజిల్లాలలోని వారి ప్రయోజనాలకై గుంటూరులోని ఉర్దూ ట్రయినింగు స్కూలును పునఃప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. ఆంధ్రదేశంలో 20 లక్షల ప్రజల మాతృభాషయైన ఉర్దూను పాఠశాలల్లో రెండవభాషగా పరిగణించాలని కోరుతూ తీర్మానించారు. స్థానిక యస్ ఆర్ ఆర్. అండ్ వి ఆర్ కళాశాలలో ఉర్దూ మున్షీని గత పాలు పందొమ్మిదేళ్లుగా నియమించడంవలన ఉర్దు విద్యార్థులు లేకుగా చదువుకొని పరీక్షలకు ఇబ్బందులనివచ్చుచున్నదని, కావున సత్వరం ఉర్దు మున్షీని నియమించునట్లు విశ్వవిద్యాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు

(సం ని)

శ్రీపింగళి లక్ష్మీకాంత కవి సమ్మానం

వాల్తేరులో జరపడానికిఏర్పాట్లు

విజయవాడ, అక్టోబరు 30 ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో ఆంధ్ర భాషాస్థులుగ 18 సం॥ పనిచేసి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న పింగళి లక్ష్మీకాంత కవిగారి శిష్యవర్గం 1954 మే నెలలో వాల్తేరు ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో "సురుపూజామహోత్సవాలు" జరపడానికి గత ఆదివారం యిక్కడ జరిగిన సమావేశంలో డి వి. అనధానిగారు అధ్యక్షులుగ, శ్రీయుతులు మందలపర్తి ఉపేంద్రశర్మ (గుంటూరు) డా॥ కె వి నరసింహం, కె వీరభద్రరావు, జంపన దేవేంద్రశేఖరరావు, పమూరి గొట్టిపాటి కనకమ్మ (గుంటూరు) గారలు ఉపాధ్యక్షులుగ, పాటిబండ మాధవశర్మగారు కార్యదర్శిగ, శ్రీయుతులు పండరాము రామకృష్ణమాచార్య, పిల్లలమర్రి వేంకటహనుమంతరావుగారలు సహకార్యదర్శులుగ శ్రీ యర్రాప్రోలు మాధవాచార్యగారు కోశాధిపతిగ, శ్రీయుతులు వి రజనీకాంతరావు, కాంతమనకృష్ణ, గ శ్రీనివాచార్య, వి వి రమణ, పి సి వీరకేలింగం, వి వెంకట్రామయ్యశర్మ, ఎం ఉమామహేశ్వరరావు, ఎం వి సుబ్రహ్మణ్యశర్మ, ఆర్ పి భాస్కర్, పి శీతారామారావు, డి సీతారామప్పయ్య, భుజంగరాయశర్మగారలు సభ్యులుగ ఒక కార్యనిర్వహణసంఘం యేర్పాటు చేశారు. సభ్య వి.

విజయనగరంలో నీటిసరఫరా

బొగ్గుయంత్రంస్థానే విద్యుత్ యంత్రం ఏర్పాటు

విజయనగరం, అక్టోబరు 30 విజయనగరం పట్టణానికి తరతరాలనుంచీ నీరు సరఫరా చేస్తున్న కంపింగు యంత్రం ఇకపైన విద్యుచ్ఛక్తితో పనిచేసేలాగు రూ. 92,000 ల వ్యయంతో మార్పులు చేయబడ్డాయి. నూతనంగా అమర్చిన ఈ ఎలక్ట్రిక్ పంపింగుకు సంబంధించిన వివరాలు పురపాలక సంఘాధ్యక్షులు జాకి వి వి కంతేశరావుగారు ఈ క్రింది విధంగా "ఆంధ్రపత్రిక" విలేఖరికి తెలియచేశారు పూర్వం బొగ్గుతో నడిపే యంత్రానికి బొగ్గు పెందలగుజాటికి సంవత్సరానికి సుమారు రూ 1,14,670 ల వ్యయం అయేది విద్యుచ్ఛక్తిద్వారా నడుపుటకు రూ. 50,000/-లు మాత్రమే వ్యయం అవుతుంది ఈ 50 వేలలోనూ రూ 40 వేలు విద్యుచ్ఛక్తికి, రూ 10 వేలు ఉద్యోగస్తులకు అందజేయబడింది ఈ నూతన ఏర్పాటువలన పట్టణ నీటి సరఫరా వ్యయంలో రూ 64,000 ల దాకా మిగులగలదని అంచనా వేయబడింది. (స్వ వి)

ఆంధ్రలో భూదాన యజ్ఞ యాత్ర

కర్నూలు, నవంబరు 1: ఆంధ్ర భూదానయజ్ఞసంఘాలకుడు శ్రీ ఎళ్ళనిసుబ్రమణ్యంగారి ప్రారంభిస్తారు; ఈ నెల 17 వ తేదీనుండి సర్వసేవా సంఘ మంత్రి పూజ్యవినోబా ప్రియశిష్యుడు శ్రీ వల్లభస్వామిగారు, ఆయనతో పాటు శ్రీ ప్రభాకరజీ తదితరులు భూదానయజ్ఞయాత్ర ప్రారంభించి అన్ని జిల్లాలలో పర్యటన చేయుదురు. ఆయా జిల్లాలలో ఈ క్రింది ముఖ్య స్థలాలలో కార్యకర్తలను కలసి జాతీయాంశాలను బహిరంగ సభలలో మాట్లాడుదురు. కావున ఆయా జిల్లా సంయోజకులు వారి వారి జిల్లాలో ఒ

కడప మున్సిపల్ పరిపాలన

తృప్తికరంగా లేదని కలెక్టరు సమీక్ష

కడప, నవంబరు 1. పట్టణ పురపాలకసంఘ పరిపాలన తృప్తికరంగా లేదనీ, దీనికి కౌన్సిల్ వారు బాధ్యతవహించక తప్పదనీ జిల్లా కలెక్టరు శ్రీ వి. వి. కేమ్బ్రిడ్జ్ పురపాలకసంఘ 1952-53 పరిపాలనను గురించి తమ సమీక్షలో పేర్కొన్నారు. అందులో యిలా వివరించారు.

"పారిశుధ్యం బాగా లేదు. మురికి కాల్వలు పరిశుభ్రంచేసి డి డి టి చల్లాలి. రోడ్లుశుభ్రం తృప్తికరంగాలేవు. మధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్యం పన్నగిలింది. వీటివిషయంలో క్రమబద్ధీకరించాలి. మార్కెట్ స్థితి అలాగనే వున్నది. శాకేలు వంటకపై వసూలు చెయాలి.

కౌన్సిల్ వారికి ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు వున్న సంబంధం తృప్తికరంగాలేదు. ఉభయులూ యీ స్థితికి సమానంగానే బాధ్యత వహించాల్సి వుంటుంది.

పెద్దబజారు అంతా గుంటలుపడింది. ఒక వందులో రోడ్డు నిర్మాణ సామగ్రి, యిసుక గుట్టలుండి కాకపోకలకు అవరోధం కలిగిస్తున్నది.

బంగళాలో నివసించే చాలడంలేదు. అవరణలో కాపురులకు డాబాకి చోటు చూపలేదు. చెట్లుకూడలేవు. ఈ పాక్యాలు కలిగించుటకు ప్రభుత్వమన్నా కౌన్సిలుకు సలహా యివ్వాలి

మరుగుదొడ్లు కట్టించాలి యిళ్ళ యజమానులపై చట్టబద్ధంగా వత్తిడి తెచ్చి వాటిని కట్టించాలి చాలా యిళ్ళకు చూపులేవు.

డ్రెయినేజి పథకానికి ప్రాధాన్యతనివ్వాలి ప్రభుత్వం మున్సిపాలిటికి విరుద్ధక్రమంలో కేటాయించిన 3 వస్తువాన్ని తిరిగి రద్దుపరచి 4 వ స్థానం ఖాయం చేయాలి

ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య తక్కువగా వుంటున్నది ఉపాధ్యాయులు అలక్ష్యంగా వున్నట్లు కన్పిస్తున్నది. అట్టివారిపై అధికారులు చర్య తీసుకోవాలి

మున్సిపల్ హైస్కూలు పరిస్థితిలో అభివృద్ధిలేదు పరిపాలన విషయమై ప్రత్యేక శ్రద్ధ అవసరం

ప్రభుత్వమే దీన్ని నిర్వహించాలని యిదివరకు కలెక్టరు చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలించాలి

మార్కెటు స్థలాలలో ఆక్రమణలు ఎక్కువగనున్నవి వీటిని కౌన్సిల్ వారు పడగొట్టించాలి ఆక్రమణ కేసుల విషయంలో కౌన్సిల్ మెత్తదనం ప్రదర్శించింది.

హైవేల్ రిజర్వాయరు, పాతగొట్టములు తిరిగి లేపి పట్టణానికి నీటి సరఫరా అత్యవసరంగా జరిపించాలన్న కౌన్సిల్ కోర్కె పూర్తిగా సమర్థనీయము దీనికిగాను ప్రభుత్వం ఋణం మంజూరు చేయాలి

మామూలుగా కౌన్సిల్ ఆర్థికస్థితి భువాలేదని చెప్పవచ్చు కాని బాకీల వసూళ్లుమాత్రం ముఖ్యం. స్వ వి.

చీరాలకు ఇన్‌స్పెక్టరు జనరల్ రాక

చీరాల, అక్టోబరు 30 ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తర్వాత ప్రప్రథమముగా గుంటూరుజిల్లాలో పర్యటిస్తూ రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ వి కె మోహప్పగారు, గుంటూరు జిలా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్ యస్ మహాదేవన్ గారితో కలసి మొన్న చీరాలకు వచ్చారు పోలీసు స్టేషన్‌వద్ద ఒంగోలు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీయం బి దీక్షితులు గారు స్వాగతం చెప్పారు. శ్రీ మోహప్ప గారు పంతులుగారు స్వాగతి మిచ్చారు పోలీసులు తమ తుపాకులతో సైనిక వందన మొనర్చారు శ్రీ మోహప్పగారు ముఖ్యమైన రికార్డులు తనిఖీ చేశారు.

పోలీసు సిబ్బంది ప్రజాసేవ చేస్తూ ప్రభుత్వమునకు విశ్వాస పాత్రులై తమ ధర్మములను తు. చ తప్పకుండ నిర్వర్తించుకొనవలెనని మోహప్ప గారు హితబోధ చేశారు తరువాత మోహప్పగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటు గారును గుంటూరుకు కారులో వెళ్లారు (స్వ వి)

ఆంధ్ర వ్యాయామ కళాశాల విద్యార్థులకు భారత ప్రభుత్వ వేతనాలు

విజయవాడ, అక్టోబరు 30 శ్రీనివాస కళాశాలల్లో పనుక బడిన తరగతులు విద్యార్థులకు భారత ప్రభుత్వం విద్యాశాఖవారు ప్రకటించిన విద్యార్థి వేతనాలలో ఆంధ్ర రాష్ట్రం నుంచి 12 రాగా, వీనిలో 8 విద్యార్థి వేతనాలు ఆంధ్ర వ్యాయామ శిక్షణ కళాశాల విజయవాడ విద్యార్థులకు యివ్వబడినవి మిగతా వాటిలో 3 సెంటు జోసెఫ్ స్త్రీల కళాశాల (గుంటూరు) సెంటెనరీ కళాశాల (రాజమండ్రి) విద్యార్థులకు యివ్వబడినవి ఒక్కొక్క విద్యార్థి వేతనం విలువ సంవత్సరానికి రు 576 లు ఇది ఒక్క సంవత్సరానికి చెలువిది

ఆంధ్ర వ్యాయామ శిక్షణ కళాశాల విద్యార్థులు వేరు 1 పి జగన్నాథరావు, 2 బాలూరు కోటేశ్వర, 3 డి సుబ్బారావు 4. పి. వి. తాతిరాజు, 5 పి రామయ్య, 6 కె రాధాకృష్ణమూర్తి 7 జి గణేశ్వరరావు, 8 పి హెచ్. మూర్తి. (స్వ వి.)

ఏలూరు డ్రైనేజి స్కీముకు ప్రభుత్వ సహాయం

గ్రాంటుగాను, అప్పుగాను 90 లక్షలు ఇప్పించాలని గవర్నరుకు పురపాలకసంఘ విజ్ఞప్తి

ఏలూరు, నవంబరు 4 ఈ పురపాలక సంఘం వారు యివాళ గవర్నరు శ్రీ వేదిగారికి సమర్పించిన విజ్ఞాపత్రంలో, డ్రైనేజి స్కీమును అమలు పరచడానికి అందనావేయబడిన 90 లక్షల రూపాలలోనూ 2 వంతులు గ్రాంటుగా, 1 వంతు అప్పుగా ప్రభుత్వంచే ఇప్పించాలని విజ్ఞప్తిచేశారు

పత్రికాపత్రంలో యింకా యిలా ఉన్నది "ఈపట్టణాన్ని ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యమైనది మురుగునీటి పారుదల సమస్య ఈవిషయంలో పట్టణానికంతా సమగ్రమైన పథకం ఒకటి ప్రభుత్వంవారు తయారు చేసి ఇటీవలే పురపాలకసంఘానికి పంపారు. అవధకం అమలు జరిపేందుకు 90 లక్షల ఖర్చౌతుందని తేలపబడింది ఈపురపాలకసంఘం ప్రస్తుతి ఆర్థికస్థితిలో ఈనిర్మాణ వ్యయాన్ని భరించే స్థితిలోలేదు ఈసంఘం సంతృప్తికానికి అరలక్షరూపాయలుమాత్రం వెచ్చించగల స్థితిలోవుంది కనుక ప్రభుత్వమే ఈవ్యయం భరించి, ఆ మొత్తములో కొంతంతలు గ్రాంటుక్రిందా, ఒకవంతు అప్పుక్రిందాఇచ్చి, అప్పును ప్రతిసంవత్సరం పైన ఉదహరించిన రీతిగా కమీలు చేసుకోవలసిందిగా కోరుతున్నాము.

డెల్టాప్రాంతంలో ఉన్న ఈ పట్టణంలో అంటు వ్యాధుల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నది అందువల్ల ఆధునిక పద్ధతులమీద అంటువ్యాధుల అస్పత్రి ఒకదాన్ని ఏర్పాటుచేసే విధిత్రం తమధ్య జిల్లా హెడ్ క్వార్టర్సు వారు, కాళీచేసివెళ్ళిపోయిన భవనాలను పురపాలక సంఘానికి అప్పగించ వలెనని కోరుతున్నాము.

ఈ మునిసిపాలిటీలో ప్రతి కేసులోనూ తీవ్రమైన నీటి ఎద్దడి సంభవిస్తోంది. ఉన్న మంచినీటి నలకెక్కులు పట్టణానికి చేరవి అవసరాలను గడపగల్గిన విధంలేవు తమ విషయమంతా విచారించిన విజయవాడ సి డబ్ల్యు డి. సూపరింటెండింగ్ యింజనీరుగారు 8 వ పథకం త్రివ్వుకోవలసిందిగా సలహా యిచ్చారు. అందు నిమిత్తం రు 8 లక్షలు అవుతుంది. ఈ విషయం చాలా అవసరమైన విషయం కనుక ప్రభుత్వం తమ మొత్తంలో సగం అప్పు, సగం గ్రాంటుగా మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాం పట్టణంలో పేదప్రజలకు ఇండ్ల స్థలాల అవసరం చాలా హెచ్చుగా ఉన్నది పట్టణంలో వెంకటగిరి సంస్థానం వారి పేడు ఒకటి 82 ఎకరాల వైశాల్యంకలది ఉంది ప్రభుత్వం దానిని తమ వశం చేసికొని, పేదల యిండ్ల స్థలాల నిమిత్తం మా సంఘానికి యివ్వవలసిందిగా కోరుతున్నాము ట్రంకు రోడ్డు ఈపట్టణంగుండా పోగా రెండు వోట్ల భాగా జనసమ్మర్దంగల ప్రదేశాలలో రైల్వే లైనును దాటుతోంది ఈ ప్రదేశాలలో ప్రస్తుతం రహదారికి కలిగే యిబ్బందులను తీర్చండుకు కనీసం యిబ్బందులను తీర్చండుకు ఒకవోట్ కి పేడు బ్రిడ్జి, మరోవోట్ వద్ద వి నిర్మించ వలసిందిగా కోరుతున్నాం అని తెలిపారు

ఏలూరు తివాచీ పరిశ్రమ

ఇదివరకు ఇచ్చిన గ్రాంట్లన్నీ తిరిగి ఇప్పించాలని గవర్నరుకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, నవంబరు 8. ఏలూరు తివాచీ పారిశ్రామికుల సహకార సంఘం వారు, యీ వేళ రాష్ట్ర గవర్నరు శ్రీ చందులాల్ త్రివేది గారికి సమర్పించిన విజ్ఞాపనలో యిదివరలో రాష్ట్ర ప్రభుత్వం యీ పరిశ్రమకు యిస్తూవచ్చిన గ్రాంట్లన్నీ తిరిగి యిప్పించాలని, అర్హతగల ఉద్యోగిని సంఘోపయోగం నిమిత్తం శాశ్వతంగా తమ ఖర్చుపై ప్రభుత్వం నియమించాలని కోరారు ఈ పరిశ్రమను గురించి విజ్ఞాపనలో యీ దిగువ వివరాలివ్వబడినవి తనఖించి పోతున్న గృహ పరిశ్రమలలో ప్రముఖ పరిశ్రమయగు తివాచీ పరిశ్రమను పునరుద్ధరించే నిమిత్తం యీ సంఘం 1937 జూన్ నెలలో ప్రారంభింపబడింది సంఘంలో 152 సభ్యులున్నారు వీరందరూ రు 3547/-లు మూలధనం క్రింద చెల్లించారు వీరిలో 12 మంది ప్రధానమైన నాటాదారులు రు 800 చెల్లించారు ప్రారంభదినాలలో కేంద్రప్రభుత్వాలు ఈసంఘానికి రు 17831/- గ్రాంటు యిచ్చినవి ఈ మొత్తం సంఘ సిబ్బంది ఖర్చులు, రంగులు కనీ కాల నిర్వహణ, దుగ్గములు మొదలైన సామగ్రులు మొదలైన బాబి నిమిత్తం యివ్వబడింది రు 2000/- వ్యాపారము కొనసాగించే నిమిత్తం పెట్టుబడి క్రింద ఏటా యివ్వబడుతుంటే 1945-46 నుండీ ఈనిధులు రద్దుచేయబడినందువల్ల, అప్పటినుండి సంఘం స్వశక్తి మీద ఆధారపడి నడుస్తోంది సంఘం కోరినమీదట ప్రభుత్వం ఆ రోజుకి కొనేదు, రంగులు పనే ఉద్యోగి జీతం భరిస్తూ వచ్చింది. ఆఖరుసారి ఈ ఉద్యోగాన్ని అక్టోబరు 1958 వరకూ మాత్రం ప్రభుత్వం మంజూరు చేస్తూ, తరవాతి ఈ విషయం, నూతనంగా ఏర్పడినున్న ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమే చూచుకుంటుందని మాకు తెలపబడింది గవర్నరుగారీ విషయం విచారించి, ఈ అర్థరహిత ఉద్యోగిని, సంఘోపయోగం నిమిత్తం శాశ్వతంగా ప్రభుత్వ ఖర్చు మీద నియమిస్తూ ఉత్తర్వు లివ్వవలసిందిగా కోరుచున్నాము సంఘం ఆ ఉద్యోగిని భరించేస్థితిలో లేదని మనవి చేస్తున్నాము.

ఈ క్లిష్టపరిస్థితులలో సంఘం వ్యాపారం చేయడం చాలా కష్టంగాఉంది తివాచీలు భరించేవి కొనుగ్రోలు కొనడం చేత పామాన్యుల అందుబాటులో ఉండవు. అందువల్ల ఈ రికార్డులో ఈసంఘం తయారు చేసే తివాచీలకుగిరాకీ లేదు యుద్ధానంతరం విదేశాలకు ఎగుమతి వ్యాపారం కూడా తగ్గిపోయింది యిదివరకు దిగుమతి చేసుకోకపోయింగ్లండు, అమెరికా, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయినవి ఈ విధంగా ఈ పరిశ్రమకు అనేక కష్టాలే ప్రాప్తించాయి తమధ్య జిల్లా హెడ్ క్వార్టర్సు వారు, కాళీచేసివెళ్ళిపోయిన భవనాలను పురపాలక సంఘానికి అప్పగించ వలెనని కోరుచున్నాము.

ఈ మునిసిపాలిటీలో ప్రతి వేసవిలోనూ తీవ్రమైన నీటి ఎద్దడి సంభవిస్తోంది. ఉన్న మంచినీటి నలకెక్కులు పట్టణానికి చేరవి అవసరాలను గడపగల్గిన విధంలేవు తమ విషయమంతా విచారించిన విజయవాడ సి డబ్ల్యు డి. సూపరింటెండింగ్ యింజనీరుగారు 8 వ పథకం త్రివ్వుకోవలసిందిగా సలహా యిచ్చారు. అందు నిమిత్తం రు 8 లక్షలు అవుతుంది. ఈ విషయం చాలా అవసరమైన విషయం కనుక ప్రభుత్వం తమ మొత్తంలో సగం అప్పు, సగం గ్రాంటుగా మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాం పట్టణంలో పేదప్రజలకు ఇండ్ల స్థలాల అవసరం చాలా హెచ్చుగా ఉన్నది పట్టణంలో వెంకటగిరి సంస్థానం వారి పేడు ఒకటి 82 ఎకరాల వైశాల్యంకలది ఉంది ప్రభుత్వం దానిని తమ వశం చేసికొని, పేదల యిండ్ల స్థలాల నిమిత్తం మా సంఘానికి యివ్వవలసిందిగా కోరుచున్నాము ట్రంకు రోడ్డు ఈపట్టణంగుండా పోగా రెండు వోట్ల భాగా జనసమ్మర్దంగల ప్రదేశాలలో రైల్వే లైనును దాటుతోంది ఈ ప్రదేశాలలో ప్రస్తుతం రహదారికి కలిగే యిబ్బందులను తీర్చండుకు కనీసం యిబ్బందులను తీర్చండుకు ఒకవోట్ కి పేడు బ్రిడ్జి, మరోవోట్ వద్ద వి నిర్మించ వలసిందిగా కోరుచున్నాం అని తెలిపారు

ఏలూరు సహకార బ్యాంకు స్వాగతం

పోలవరం, భీమవరం తాలూకాలను బ్యాంకు అధీనం క్రిందకు తేవాలని సూచన

ఏలూరు, నవంబరు 3: గవర్నరుగారికి కోటపరిటేపు సెంట్రల్ బ్యాంకువారిచ్చిన సమ్మాన పత్రంలో ఈ క్రిందివిషయాలు తెలపబడినాయి ఈ బ్యాంకు 1918 లో శ్రీ శ్రీ పెద్దాడ పాంబళివరావు పంతులుగారి అధ్యక్షతక్రింద రు 16530 ల మూలధనంతో స్థాపింపబడి, క్రమక్రమంగా లభివృద్ధి చెందుతూ, ప్రస్తుతం 6 లక్షల రూపాయల మూలధనమూ, 8 లక్షల క్షేమనిధులూ కలిగి ఉంది ప్రస్తుతం ఈ బ్యాంకు పలాయిలోఉన్న మూలధనం 67 లక్షలు ఈ మధ్యనే గోదావరి వరదబాధితుల సహాయార్థం వస్త్రదానం నిమిత్తం బ్యాంకు తన పొదుపుదాయక ప్రయోజనసంఘమునుండి రు 6000 విరాళం యిచ్చింది వరదదెబ్బతిన్న ప్రాంతాలలోని సహకార పరపతి సంఘాలకు బ్యాంకు రు 90,500- రుణాలు మంజూరు చేసింది యింకా 89 000 రుణాల మంజూరు చేయవలసిఉన్నది ఈ జిల్లాలో నివేదైన కోలవరం తాలూకా యింకా రాజమండ్రి సెంట్రలు బ్యాంకుక్రింద, భీమవరం తాలూకా కృష్ణా సెంట్రల్ బ్యాంకు క్రింద ఉండడంలో అర్థంలేదు కనుక ప్రభుత్వం త్వరలో పై ఈ విషయంలో దర్యతీసికొని, ఈ రెండు తాలూకాలను ఈ బ్యాంకు అధ్వర్యంక్రిందకు తీసికొనివారవలెనని కోరుచున్నాము ప్రస్తుతం అమల్లోఉన్న సహకార సంఘాలదట్టాన్ని ప్రభుత్వం పరిశీలించి,ఆంధ్రరాష్ట్రంలోని పద్ధతులకు అనుగుణంచేసిధంగా పరిచేయవలసిన అవసరాన్ని గురించికూడా ప్రభుత్వం తమ దృష్టి ప్రసాదించవలెనని కోరుచున్నాం అని తెలపబడింది.

రష్యా నూతన రాయబారి అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ నవంబరు 2 నోవుసోర్సా, కొత్తగా యిక్కడ రష్యా రాయబారిగా నియమింపబడిన శ్రీ పావ్లోవ్ నేడు రాష్ట్రపతి గారికి తమ అధికార పత్రాలను సమర్పించారు.

శబరి రిజర్వాయరు వెంటనే నిర్మించాలి

గవర్నరుకు తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థన

రాజమండ్రి, అక్టోబరు 31 వరద ప్రమాదాన్ని నివారించడానికి, 26 మిలియన్ల ఎకరాల భూమి పారుచేస్తూ, గోదావరిలో రెండవపంటకు నీరు సరఫరా చేయగల శబరి రిజర్వాయరును ప్రాధాన్యతను వెంటనే నిర్మించాలని, కోరుతూ గవర్నరు శ్రీ త్రివేదికి జిల్లా కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ పి సి చౌదరిగారు (కాకినాడ పట్టణాలు) ధవళేశ్వరంలో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు అందులో వరద బాధితులకు యింకా జరుగవలసిన సహాయ కార్యక్రమాన్ని యిలా వివరించారు.

అప్పులతోనూ పెటుకున్న చాలా దరిద్రులకు త్రిప్పి చేయబడినవి ప్రభుత్వోద్యోగులకు మాత్రమే 100 కుటుంబాలలో వసతి కల్పించ బడింది అదికూడా వారిలో 2000 మంది నిస్సహాయస్థితిలో వున్నారు వీరిలో చాలామందికుటుంబాలను యిళ్ళకుపంపివేయగా కొందరు స్నేహసంబంధ యిళ్లలోనుండి మీద పత్రాలలోను కాపరాలుంటున్నారు కంట్రాక్టర్లు ధనం దుర్వినియోగం చేస్తున్నారు వరద బాధితుల పునరావాస సమస్య చాలా ముఖ్యం గనుక పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోనుండి చోట్ల 100 ఎకరాల స్థలం సంపాదించి, వాటిని విభజించి సహకార గృహ నిర్మాణ సంఘాలద్వారా యిళ్ళు కట్టించాలి పల్లెలలో కూడ సహకార పద్ధతిపై పేదలకు స్థలం యిప్పించాలి

15 లక్షల రూపాలతో 80 వేల ఎకరాలు పారుచేసే తొర్రిగడ్డ పంపింగు స్కీము అమలు జరిపితే రాజమండ్రి తాలూకా స్వయంపోషకం కాగలదు గనుక దీని విషయమై శ్రద్ధ వహించాలి ఏలూరు రిజర్వాయరు నిర్మించి పెద్దాపురం, పిఠాపురం, తుని తాలూకాలలో నీటిపారుదల తీర్చాలి. వరదల వలన బాగా దెబ్బతిన్న రైతులకు వ్యవసాయ, రెవిన్యూ మంత్రులు మంజూరు చేయాలి ఏజన్సీ ప్రజలకు పని చూపాలి

రాజధానిని విజయవాడ—గుంటూరుకు మార్చడం, మద్యనిషేధం రద్దు ద్వారా అవసర ఖర్చు నివారించి యింకా ఆదాయం తాబట్ట గలం గనుక యీ విషయం పరిశీలించాలి ప్రాంతీయ ఆహార మండలాలను రద్దు పరచి ఆంధ్రను ఒక మండలంగా పరిగణించాలి

వాల్మీకి సంఘీయులకు విద్యా సౌకర్యాలు కలిగించాలి

ఆదోని, అక్టోబరు 29 ఆదోని, ఆలూరు తాలూకాల వాల్మీకులు శ్రీయం కేశన్నగారి అధ్యక్షతన యిటీవల ఇక్కడ సమావేశమైనారు వై విసుబ్బయ్య నాయుడు, ఆలూరు వీరప్ప రెడ్డిగారలు ప్రసంగించారు పేదప రాయలసీమలోని బోయవారు వాల్మీకులే గనుక వారికి విద్యాసౌకర్యాలు కలిగించాలని, ఉద్యోగాలలో, సంస్థలలోను ప్రాతినిధ్యం ఇవ్వాలనీ, రిజర్వు కొండలు, బంజరు భూములు వుచితంగా సాగుచేసుకోనివ్వాలనీ, కోరుతూ తీర్మానించారు.

ఆదవాని తాలూకా ఆంధ్రలో కలిసినప్పటికీ కన్నడులకు అనుకూలముగా ప్రచారం జరుగుటను నిరసిస్తూ యిట్టి దుష్ప్రచారం చేయు వలదని కన్నడ పోరులకు హెచ్చరిక చేయాలని పేదప నూతన కార్యవర్గం యున్నతాధికారులు అధ్యక్షులు-టి టి నరసప్పగారు, ఉపాధ్యక్షులు - శ్రీ వాకప్ప, ప్రధాన కార్యదర్శి-టి యుపెప్ప సహాయకార్యదర్శులు బి హనుమంతప్ప యస్ తిమ్మప్పగార్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ సమావేశం

వాల్తేరు, అక్టోబరు 30: ఆంధ్ర విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ సమావేశం డిసెంబరు 11 వ విశ్వవిద్యాలయ ఆవరణలోని శ్రీ కటమంచి రామలింగారెడ్డి విహారి లో జరుగుతుందనీ, తీర్మానాలు ప్రతిపాదించ దలచువారు నవంబరు 10 లోగా తమతీర్మానం సభలను రిజిస్ట్రారువారికి పంపాలనీ, విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారు తెలుపుచున్నారు.

డిసెంబరు 4 న ఈ సమావేశం జరుగుతుందని లోగడ పొరపాటున ప్రచురించబడింది

'విద్యార్థులు కార్మికవర్గాల ధోరణిలో సడుపరాదు'

హోంమంత్రి కట్టూ ఉద్బోధ

కొట్టాయం, నవంబరు 2: "ఈ దేశాన్ని మరొక దేశానికి లోబడి వుండేదిగా చేసే రాజకీయతత్వమువల్ల మరొక దేశముయొక్క అడుగుజాడలలో నడిచే పార్టీవల్ల ఈ దేశానికి అనర్థమేగాని యెట్టి ప్రయోజనము లేదు" అని భారత ప్రభుత్వ హోంశాఖ మంత్రి డా॥ కట్టూ ఈ వేళ యిక్కడి హెచ్చరించారు

పాలై మునిసిపల్ కౌన్సిల్ ఆహ్వానపత్రానికి సమాధానం చెప్పుతూ డా॥ కట్టూ యింకా యిలా అన్నారు "ఎజండా భారతదేశ జండాఅయి నట్లయితే అన్నికష్టాలూ అదృశ్యమవుతవని కొందరు ప్రచారం చేస్తున్నారు ఇది యెలా సాధ్యమో నాకు బోధపడడంలేదు ఇచ్చకములాడి ప్రజలను మోసపుచ్చడంకన్న ఇది అన్యాయంకాదు

పరిష్కారం కావలసిన సమస్యలు వున్నాయని నాకు తెలుసు వివిధపక్షాలకు పరిస్థితులు కొంతవరకు తక్కువబడినవి నిరుద్యోగం యిక్కడి యువకులలో వున్నది విద్యార్థులలో దేశమంతటా నిరుద్యోగం వ్యాపించివున్నది విద్యావంతులైనవారు కేవలము హారస్వతిజ్ఞానం కలవారవడమూ, కేవలము హారస్వతివిద్యవల్ల యువకుల ప్రయోజనం లేకపోవడమూ యిందుకు కారణము

అసమానత్వం తొలగించే కృషిలో కాంగ్రెస్ ప్రభుత్వము యిప్పుడు అహర్నిశమూ నిమగ్నమై వున్నది కాంక్షిక అభ్యాయాలను రద్దు చేయడానికి, బీదలు మరింత బీదలు కాకుండా, ధనికులు మరింత ధనికులు కాకుండా మాడడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నది

కొంతమంది కాంగ్రెసు ప్రభుత్వాలను బహు మలకువగా విమర్శిస్తూవున్నారు. మమ్ము విమర్శించడం కాదు యిష్టమే. కాని కాంగ్రెస్ ప్రభుత్వానికి చేసిన మేలు లవలేశమూ లేదని కొందరు చెప్తున్న ప్రచారం కాకు అర్థమవడంలేదు పంచవర్షీయలో ఆరుసెలలు పార్లమెంటులో కూర్చుని చేసు ప్రతిపక్షవర్గంవారి ప్రసంగాలు వింటున్నాను కాని వారు చేసే నిర్మాణాత్మకమైన సూచనలు హోంమంత్రి యోపతి సుందుల హైకోర్టులో వుంటున్నవి వారి ప్రసంగాలు చూడగ భూయిసంగా వుంటున్నవి, కాము పాధించిన పనులను రాష్ట్రీయ ప్రభుత్వాలు పట్టికల రూపమున ప్రజలకు తెలపాలి"

తిరువాంకూరు-కొచ్చి ప్రభుత్వ కార్యకలాపాల విషయమై ప్రస్తావిస్తూ డా॥ కట్టూ ఇలా అన్నారు ఇక్కడ 20 కి పైగా కళాశాలలు వున్నాయి డజనకొద్దీ ఆసుపత్రులు, డిస్ పెన్సరీలు స్థాపితమైనాయి వందలకొలది మైళ్ళ నిడివిగల రోడ్లు నిర్మింప బడినవి చాలా మైనర్ ఇరిగేషను ప్రాజెక్టులు పూర్తి అయినవి మరెన్నో యింతకంటే భాగా వ్యవసాయాలు నిర్వర్తించ గలిగివుండేవారా? ఇక్కడి వ్యాయపరిపాలన విక్కల్పమంగా వున్నది పోలీసుబలగం సమర్థంగా వున్నది శాంతిభద్రతలు రక్షించబడు తున్నవి శేషంలో విద్యావ్యాప్తి బాగా జరిగింది 5-18విద్యార్థిమధ్యవిద్యలలో 1001 99 మందిపాఠశాలలకు వెళుతున్నారని తెలుస్తున్నది ఇట్టి రాష్ట్రానికి వచ్చినప్పుడు నేను జోహారులు అర్పించాల్సివున్నది."

కేరళ ప్రజలు తమ ఆహార సమస్యను పరిష్కరించుకోడానికి జపానీస్ పద్ధతిలో వ్యవసాయం చేయాలని డా॥ కట్టూ ఉద్బోధించారు

విద్యార్థులకు ఉద్బోధ

పాఠశాలాధికారులను, విశ్వవిద్యాలయ అధికారులను విద్యార్థులు ధిక్కరిస్తూ వుండడం అత్యంత శోచనీయము తమ పర్యవల్ల కలిగే ఉపద్రవమును విద్యార్థులు గమనిస్తున్నట్లు కనిపించదు' అని డా॥ కట్టూ ఈ వేళ సాయంత్రం విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ అన్నారు

పదా యజమానులతో సంఘర్షిస్తున్న పారిశ్రామిక కార్మికుల మార్గమను అనుసరించ వద్దని విద్యార్థులను హెచ్చరిస్తూ డా॥ కట్టూ ఇంకా యిలాఅన్నారు: లోకంలో పారిశ్రమిక విద్యార్థులు సంఘర్షించినట్లు వెలువడిన పత్రికావార్తలు నాకు మనో వేదన కలిగిస్తున్నది విద్యార్థులు రాజకీయ పరిజ్ఞానమును పెంచుకోవచ్చు కాని విద్యార్థిదశలో బాగు తమశరీరములను, మేధాశక్తినిపరిపుష్టం చేసుకోవాలి ఒకానొక రాజకీయ పక్షమునకు ఉపకరణ ప్రాయంగా వుండరాదు విద్యార్థిదశ పూర్తిఅయిన తరువాతి విద్యార్థులు కమ్యూనిస్టుపార్టీలో చేరవచ్చు మరే పార్టీలోనైనా చేరవచ్చు కాకపోతే ఆక్షేపణలేదు కాని విద్యాసంస్థలలో ప్రేడ్ యూనియన్ కార్యకలాపాలకు తావులేదని మాత్రమే హెచ్చరిస్తున్నాను."

నవంబరు రెండవ వారంలో విశాలాంధ్ర వారోత్సవాలు

వి॥ ఆ॥ విద్యార్థి మహాసభ అధ్యక్షుడు శ్రీ చైతన్య ప్రకటన

న్యూ ఢిల్లీ, నవంబరు 3: "విశాలాంధ్ర వారం, నవంబరు 15 నుండి 21 తేదివరకు జరపాలి, ఏకాభిప్రాయం ప్రాంతీయ పరిషత్తులను బట్టి ఈవారంలో ఉత్సవాలు జరిగింపు బహిరంగ సభ జరపాలి హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మించాలి, విశాలాంధ్ర పాలనలోకి విశాలమండలం" అని ప్రతిజ్ఞ తీసుకోవాలని విశాలాంధ్ర ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను కోరుతున్నాను

ఆంధ్రులు ఏ ప్రాంతంలో నున్నా "విశాలాంధ్ర దినోత్సవం జరపాలని, ముఖ్యంగా హైదరాబాదు, ఖరీపూర్, మైసూరు, కేన్స్ రాష్ట్రాలలోని ఆంధ్రులు తప్పక జరపాలని ప్రత్యేకంగా అర్థిస్తున్నాను. అంతేగాకుండా "హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మించాలి నైజాం నవాబును గద్దెనుండి దించి హైదరాబాదు రాష్ట్రాన్ని శాంతియుక్తంగా విధిలించాలి ముదాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలి" అని వినతి పత్రంపై వేలకొలది పంతకాలు చేసి భారతి యూనియన్ ప్రభుత్వానికి సమర్పించుటకు వారు పంపాలని కోరుతున్నాను

విశాలాంధ్ర విద్యార్థులను ఎదుర్కొంటున్న సమస్యను గురించి కూడా ఆంధ్ర, హైదరాబాదు, భారత ప్రభుత్వాలకు వినతిపత్రాలను సమర్పించాలని నిర్ణయించాము ఆయా వినతి పత్రాలపై వేలకొలది విద్యార్థుల సంతకాలు చేకరించాలి వినతి పత్రాలను ఆంధ్ర రాష్ట్ర డెమొక్రటిక్ స్టూడెంట్సు యూనియన్ కార్యాలయం బ్రాడీపేట, 4 రైను గుంటూరు నుండి కాని, ఎ వి శ్రీ చైతన్య 156, నార్త్ అవెన్యూ, న్యూఢిల్లీ నుండిగాని పొందవచ్చును సంతకాల చేకరణ 20 తేదితో పూర్తిచేసి భారత ప్రభుత్వానికి సంబంధించినవి నాకు, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి ఆంధ్రరాష్ట్ర డి యస్ యు కార్యాలయానికి పంపాలని కోరుతున్నాను

విశాలాంధ్ర దినోత్సవం జయప్రదంగా జరుపుటకు ప్రజలు, పత్రికలు తోడ్పడాలని అర్థిస్తున్నాను

మంత్రి తిమ్మారెడ్డిగారి కార్యక్రమం

కర్నూలు, నవంబరు 3: స్థానికపరిపాలనాశాఖామాత్యులు వి తిమ్మారెడ్డి గారు ఈనెల ఆరవ తేదీ నుంచి మూడు రోజులపాటు శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తారు ఆరవ తేదీకిమంత్రి తిమ్మారెడ్డిగారు ఇచ్ఛాపురం చేరుకొంటారు ఏడవ తేదీన కొట్టపుట్టి, పోలీసు పేట, పలాస్తా పెర్కలి, కోటబొమ్మాలి, జరజంగి, వరవన్న పేట, శ్రీకాకుళం పట్టణాలను ఆయన చూస్తారు ఎనిమిదవ తేదీన శ్రీకాకుళంనుంచి బయలుదేరి పీరమండలం, సింగిడి, ఒలిలి, సుమ్మలక్ష్మి పురం పాసు, పార్వతీపురం, బొబ్బిలి పట్టణాలకు వెళతారు

మంత్రి పట్టాభి రామారావుగారి కార్యక్రమం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 3: ఫిల్లీలో ఈనెల 9 వ తేదీనుంచి మూడురోజులపాటు జరగనున్న కేంద్ర విద్యాసలహాసంఘం సమావేశానికి ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖమంత్రి ఎస్ వి పట్టాభిరామారావుగారు హాజరవుతారు నూతన తేదీ కార్యాలయం విద్యా శాఖామంత్రి విజయవాడఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి తాలుగవతేదీకి గోదావరి స్టేషన్ చేరుకొని అక్కడినుంచి కపిలేశ్వరపురం వెడతారు శ్రీ పట్టాభిరామారావుగారు తన నియోజకవర్గంలో ఈనెల అయిదవతేదీ ఆలో పర్యటించి భూరీపాకింజరులో 7 వ తేదీన విజయ

క్రీడారంగం

లక్నో టెస్ట్ రద్దు

లక్నో, నవంబరు 3: సిల్వర్ జూబిలీ కామన్ వెల్త్‌జట్టుకూ, ఇండియా జట్టుకూ నవంబరు 5 నుంచి జరగవలసిన మొదటి టెస్ట్ క్రికెట్ మాచీ రద్దు చేయబడ్డది. లక్నోలో ప్రస్తుతి అశాంతికర పరిస్థితులవల్ల ఈనిర్ణయం చేయబడ్డదని క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి ఎ ఎస్ భూపత్ శేఠీ కడ్డి వెల్లడించారు.

ఇందూరులో మిన్నటివరంచీ కామన్వెల్త్‌జట్టుకూ, హోల్కార్ జట్టుకూ జరుగుతున్న క్రికెట్ మాచీ ఈవేళ డ్రా అయింది. నిన్నటికి ఫాలోఆన్ తిప్పించుకు నేందుకు 22 పరుగులు చేయవలసి వున్న హోల్కార్ జట్టు లంచి వేళకు 85కి పరుగులు చేసి అవుటయింది. ఇందులో జగన్నాథ్-67, ధనరాజ్ 61 పరుగులు చేశారు. పిల్లిదిరూ కలిసి 115నిమిషాల్లో 180 పరుగులు చేశారు.

కామన్వెల్త్ రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు నష్టానికి 168 పరుగులు చేయటంలో ఆట డ్రా అయింది. కామన్వెల్త్ మొదటి ఇన్నింగ్స్ 417

నేడు న్యూఢిల్లీలో ధ్యాన్‌చంద్ హాకీ టూర్నమెంటు ఫైనల్స్‌లో హిందూస్థాన్ ఏర్ క్రాఫ్ట్‌జట్టు పంజాబ్ పోలీసుజట్టును ఒక గోలుతో ఓడించారు

రంగూన్‌లో జరుగుతున్న క్యాడ్రాంగ్యులర్ ఫుట్‌బాల్ పోటీలలో పాకిస్థాన్ ఈవేళ సింహళాన్ని 6 గోలులతో ఓడించింది. (6-0) ఈ పోటీలలో ఇండియా మిగిలిన మూడు దేశాలనూ ఓడించింది.

అంధ్ర టెన్నిస్ ఎసోసియేషన్

గుంటూరు, నవంబర్ 2: ఆంధ్ర రాష్ట్ర టెన్నిస్ ఎసోసియేషన్ వార్షిక సమావేశం అక్టోబర్ 31 వ తేదీన విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిందనీ, 15 అనుబంధ క్లబ్బుల ప్రతినిధులు హాజరయినారనీ కన్వీనర్ ఆర్ వి. వి ఎస్. ప్రసాద్ గారు తెలియజేస్తున్నారు. సమావేశానికి పైడి పైడిరాజా అధ్యక్షత వహించారు. సమావేశం ఎడ్‌హాక్ కమిటీ తీయగారు చేసిన వియమం బట్టి ఆ కొండించి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

శ్రీ ఎం ఆర్ అప్పారావు అధ్యక్షులు; ఉపాధ్యక్షులు-చల్లపల్లి రాజా, కడింపల్లి వరసింహారావు, బి పి హెచ్. జానకిరామమూర్తిగారు కార్యదర్శి-శ్రీ ఆర్. వి. వి. ఎస్ ప్రసాద్, కోశాధికారి-శ్రీ ఎం కాలచంద్రరావు, కార్యవర్గసభ్యులు-మోతే కృష్ణారావు, మాధవ పెద్ది జానకిరామయ్య, పి సీతారామయ్య, పి జానకిరామయ్య, ఎస్ వి. ఆర్ జి వరసింహారావు, వి. ఎస్ శాస్త్రి, ఎం. అంజుబాబాయ్యలు, ఆర్ వి కృష్ణరావు గారు.

పి రామస్వామినాయుడు, జాతీయ మంచి జానకిరామమూర్తిగార్లు శాశ్వత ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు

ఆంధ్రదేశంలో టూర్నమెంటు జరిపబోయే క్లబ్బులు, సంస్థల ఎంపికయే క్రమ అమలుపరిచేందుకోసం నవంబర్ 16 వ తేదీలోపల కార్యదర్శి పేరిట కోరికపాటు, అరండల్ పేట పోస్టు గుంటూరు అనే చిరునామాకు పంపాలని కోరుతున్నారు.

సెంట్ జోసెఫ్స్ కాన్వెంట్ విద్యార్థినుల ఆటల పోటీలు

ఇటీవల జరిగిన గుంటూరు సెంట్ జోసెఫ్స్ కాన్వెంట్ డైమండ్ జూబిలీ ఉత్సవాల సందర్భంలో సెంట్ జోసెఫ్స్ హైస్కూలు, ట్రెయినింగ్ కాలేజ్, విద్యార్థినుల ఆటలపోటీలు జరిగినవి

ఫలితాలు ఈ విధంగా ఉన్నవి మొదటి పేరు మిడిల్ స్కూల్ పోటీలలో గెలిచినవారిది. రెండవ పేరు హైస్కూల్ పోటీలలో గెలిచినవారిది మూడవ పేరు ట్రెయినింగ్ కాలేజ హైస్కూలు విద్యార్థినులలో గెలిచినవారిది.

50 మీటర్ల పరుగు— డి. రాజమ్మ, ఎ మేరీ, జి బి. సుందరి ఉపాధ్యాయుల్లలో మిస్ జానకి

స్కిప్పింగ్— మిడిల్ స్కూల్‌కు పోటీలేదు, ఎ మేరీ, జె. చిన్నమ్మ, జాన్సీ — మిడిల్ స్కూల్ పోటీలేదు, ఎం ఛెరిపాన్ బి సావిత్రి

బి ఇ డి. లక్ష, ఉపాధ్యాయుల కొరకు మార్చింగ్— డిస్కస్ త్రో— జాగరత్నం; షిగ్రోలస్— జాగరత్నం; షాట్ పుట్— జాగరత్నం (స్వ వి)

కడప గ్రిగ్ మెమోరియల్ పోటీలు

కడప, నవంబరు 1: కడప జిల్లా వివిధచోట్ల ఎసోసియేషన్ కార్యవర్గం ఇక్కడి సమావేశమై కడపజిల్లా గ్రిగ్ మెమోరియల్ ఆటలపోటీలను కడపలో నవంబర్ 20 నుంచి 29 వరకు జరుపు నిర్ణయించింది. స్వ. వి

తిరుపతి క్రికెట్

తిరుపతి, అక్టోబర్ 31: ఇక్కడ జరుగుతున్న కోయంబత్తూర్ జోన్ కాలేజీల ఆటలపోటీలలో పోటీ జోన్5 క్రికెట్ ఫైనల్సులో ఇస్లామియా కాలేజ (వనియంబాడి) అనంతపూర్ ఇంజనీరింగ్ కాలేజిని ఒక ఇన్నింగ్స్ పై 16 పరుగులతో ఓడించింది (172,107 49)

వనియంబాడి జట్టులో శ్రీనివాసన్ 61. సుందర నిజాయకం 48 స్వ. వి.



ఆంధ్ర గవర్నరు శ్రీ కె ఎం త్రివేదిగారు ప్రారంభోత్సవం జరుపుతున్న ఏలూరు కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకు లిమిటెడ్ వారి నూతన భవనము



అమలాపురంలో పురపాలకసంఘంవారు ఆంధ్రగవర్నరు శ్రీ త్రివేదీ దంపతులకు పౌరసన్మానం గావించినప్పటి దృశ్యము గవర్నరుకు కుడివైపున నిలుచున్నవారు పురపాలకసంఘాధ్యక్షులు కె కృష్ణమూర్తి, కళా వెంకటరావుగార్లు



రాజమహేంద్రవరం విద్యాపీఠంలో ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదీ దంపతులు

నగరి క్రికెట్

నగరి, నవంబర్ 1: నేడిక్కడ ఉన్నత పాఠశాల గ్రౌండ్సులో జరిగిన క్రికెట్టు ఆటపోటీలో స్కూలు టీము రొనుటీము ను ఓడించింది స్కూలు టీము మొదటి ఇన్నింగ్సు 48, రొనుటీము 80, స్కూలు టీము రెండవ ఇన్నింగ్సు 8 వికెట్లకు 80, రొనుటీము 41 స్వ. వి

విజయనగరం బాల క్రీడోత్సవాలు

విజయనగరం, అక్టోబరు 31: విజయనగరంలోని ప్రాథమిక పాఠశాలల సమయక్రమబద్ధ బాలబాలికల క్రీడోత్సవాలు వైభవంగా జరిగినవి ఈ సమావేశానికి విజయనగరం ఎస్టేటు మేనేజరు శ్రీ యు వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు పురపాలక సంఘాధ్యక్షులు డా॥ బి వి పంచేవరావుగారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు బాలబాలికలు "గార్డ్ ఆఫ్ ఆనర్" ఇచ్చారు మ్యునిసిపల్ కమీషనర్ శ్రీ బి రవీంద్రబాబ్‌గారు బాలబాలికలకు బహుమానాలు పంచారు శ్రీ ఉదయగిరి శీతారామస్వామిగారు ప్రసంగిస్తూ ప్రాథమిక విద్యావిధానంలో వ్యాయామ క్రీడలకు వున్న ప్రాధాన్యాన్ని వివరించి చెప్పారు బాలబాలికలచే అనేక వ్యాయామ క్రీడలు ప్రదర్శింపజేశారు మీ శ్యామల ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ ఎస్ బి. శ్రీహరిరావుగారి అభినందనాలతో సమావేశం ముగిసింది. (స్వ వి)

ప్రచ్ఛన్న దౌర్జన్యవాది అరెస్టు

హైదరాబాదు, నవంబరు 3: నల్గొండ జిల్లా పోలీసులు నెలన్న అక్టోబరు 30 వ తేదీనాడు గుంటూరు జిల్లా తెనాలిలో తం. నారయ్య అనే ఒక ప్రచ్ఛన్న దౌర్జన్యవాదిని అరెస్టు చేసినట్లు ఇవాళ ఇక్కడికి అందిన అధికార సమాచారం తెలుపుతున్నది.



ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదీగారు రాజమహేంద్రవరంలోని కాటంకృష్ణమనుడు సేవాసమితిజాన్ని దర్శించినప్పటి చిత్రము

ముఖ్యమంత్రివద్దకు వ్యవసాయకూలీ కాంగ్రెస్ రాయబారం

కర్నూలు, నవంబరు 2 1953 మే ఒకటవ తేదీన కూలీల ప్రభుత్వ పోరాటం కోసం కూలీలను పొలాలలోకి తీసుకు వచ్చినప్పటికీ ఆయా కూలీలను ఇప్పుడు కొత్తగా ఉద్యోగులు ఇవ్వవలసిన అవసరం వివరిస్తూ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు తరఫున కొంతమంది నేడు ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారికి కొన్ని విజ్ఞప్తులు సమర్పించారు

పైన పేర్కొనబడిన విధంగా ప్రభుత్వము లోగడ ఇచ్చిన ఉత్తరువులు ఇటీవల రద్దు చేయబడినందున్న తాపారం [illegible] లోకి తీసుకువచ్చిన అనేకమంది కూలీ జనులు, వ్యవసాయకూలీలు తమజీవనం పోగొట్టుకున్నారని అభిప్రాయపడి వివరించారు

[illegible] వ్యవసాయకూలీ అకు ఉచితంగా యిచ్చి వాటిని పొగు లోకి తీసుకువచ్చారనీ దబ్బు కూడా ముందుగా ఇవ్వమని ప్రభుత్వాన్ని అభిప్రాయంలో అభ్యర్థించారు కనీస వేతనాల చట్టాన్ని రాష్ట్రమంతటా తప్పకుండా అమలుజరిపి, రాష్ట్రంలో వ్యవసాయ కూలీల ఆర్థికస్థితిగతులు విచారించి, వారిసమస్యల పరిష్కారానికి అనువైన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు

[illegible] కనీస వేతనాల చట్టాన్ని రాష్ట్రమంతటా తప్పకుండా అమలుజరిపి, రాష్ట్రంలో వ్యవసాయ కూలీల ఆర్థికస్థితిగతులు విచారించి, వారిసమస్యల పరిష్కారానికి అనువైన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు



లండనులో బి బి సి వారి టెలివిజన్ (దూరదర్శక) శాలలను బ్రిటిషు రాణి ఎలిజబెత్తు ఇటీవల పరిశీలించినప్పటి చిత్రము

'కర్నూలులో సాంఘిక జీవన అవకాశాలు పెంపొందించాలి'

సమ్మాన సభలో పౌరులకు ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి వుద్బోధ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, నవంబరు 2 'ఈపట్టణంలో సాంఘిక సుహృద్భావ జీవనం పెంపొందించడానికి కృషిచేయండి ఆ విధంగా ఇక్కడికివచ్చే అధికార అనధికార ప్రముఖులకు ఈ పట్టణం ఏమంతి చెడ్డదికాదన్న అభిప్రాయం కలిగించడానికి ప్రయత్నించండి' అని ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు నేటిసాయంకాలం ఇక్కడ జరిగిన సభలో కర్నూలువారికి కాశ్వతి నివాసులకు పలకాయిచ్చారు.

కర్నూలుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు, కర్నూలు సహకార టోకు క్రయవిక్రయ కేంద్రంవారు ఆంధ్ర ప్రభుత్వ మంత్రులకు సమ్మానంచెయ్యడానికి కర్నూలుజిల్లా కేంద్ర సహకార బాంకు ఆవరణలో ఈ సభ ఏర్పాటుచేశారు ఆ బాంకు డైరెక్టర్లు, అభివృద్ధికాళ కార్యదర్శి శ్రీ ఆర్ ప్రసాద్, కేంద్ర భూమితనఖా సహకార బ్యాంకు డైరెక్టరు పలువురు ప్రముఖ పౌరులు యీ సభకు హాజరయారు

మంత్రులు బాంకువద్దకు రాగానే జిల్లా కేంద్ర సహకార విక్రయముల డైరెక్టరు శ్రీపల్లి కేశవరావు, హోల్‌సేల్ కో ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షులు బి పి శేషాద్రిగారిలు మంత్రులకు స్వాగత మిచ్చారు.

విందు తిరువాత పల్లి కేశవరావుగారు ప్రసంగిస్తూ రాయలసీమకు రాజధానిని పదుపార్థించినందుకు సంజీవరెడ్డిగారి కభినందించారు ఈ సమ్మాన సభ ఏర్పాటు చేసినవారికి మంత్రులు తిరుపతి కృతజ్ఞత తెలుపుతు సంజీవరెడ్డి గారిలా అన్నారు:

"ప్రాంతీయులలో ఇప్పుడే వారు పరిచయం ఏర్పడుతున్నది మీ సమస్యలు మేము అర్థం చేసుకోవాలనుకొంటున్నాము. ఇటువంటి సభలద్వారా అది సుసాధ్యం కాగలదు ఇంతవరకూ కర్నూలు చిన్న పట్టణంగా వుంటూ వడిదింపల్లా సాంఘిక జీవనానికి అలవాటుపడలేదు. మంత్రులు మీ వాళ్లే కనుక మంత్రులు వేరని మీరు భావించరాదు మీ సమస్యలు అర్థం చేసుకోవడానికి వారు శ్రద్ధచూపుతారు. మన సమస్యలు కోరికలు ఒకే విధంగావుంటవి సమస్యలు బాగా అర్థం కావాలంటే మన పరిచయం కూడా ఎక్కువ కావాలి మీ బాంకు రాజధానిలో వున్నది కనుక దానికి కొత్తగా కొంత ప్రాముఖ్యం వచ్చింది మంత్రులు చేసే కృషిలో పాటు యీ పట్టణంలో శాశ్వత నివాస మేర్పరచుకొన్నవారు కూడా యీ పట్టణం కళకళలాడుతూ శోభాయమానంగా వుండేటట్టు చెయ్యడానికి కృషి చెయ్యడం అవసరం అవిధంగా యీ పట్టణం పట్ల ఇక్కడికి వచ్చే వారికి అభిరుచి కలిగించాలి సాంఘికజీవనం, ఆన్యోన్య సుహృద్భావం పెంపొందే అవకాశాలు ఎక్కువ చేసే విషయం గురించి మీరు శ్రద్ధ వహించాలి ఒక చిన్న జిల్లా ప్రధాన కేంద్రంగా ఇక్కడుండుటకూడా కర్నూలు వుండడానికి వీలులేదు. మీరు ఈ పరిస్థితిని గమనించి ముందుకు వచ్చి కృషి చేయాలి మీరేవిధంగా కృషి చేసి ఈ పట్టణం ఏమంతి చెడ్డదికాదన్న అభిప్రాయం ఇక్కడికి వచ్చే అధికార అనధికారులకు కలిగిస్తారని ఆశిస్తున్నాను కర్నూలును అభివృద్ధి చెయ్యడం అంతకష్టమైనదని అని చెప్పనక్కర లేదు ఈ పట్టణ భవితవ్యం గురించి నా కాస్త ఆసక్తి లేదు ఈ పట్టణం కష్టసంతోషాలు అభివృద్ధి చెందుతుంది అందుకు కృషి చెయ్యవలసిన బాధ్యత ఈ పట్టణంలో శాశ్వతంగా వుంటున్న వారిమీద వున్నది ఈ పట్టణంగురించి ఇక్కడికి వచ్చేవారికి మంచి అభిప్రాయాలు కలిగించడానికి మీరందరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను ఈ పట్టణంలోని వ్యాపారస్థులు ముఖ్యంగా యింకు ప్రముఖులు పెంపొందించాలి ముద్రాసులోని కొన్నాట్టుపాలిటన్ క్లబ్ లాంటి దానిని నిక్కడికూడా నెలకొల్పవచ్చు"

మంత్రులు శ్రీ కె కోటిరెడ్డి, డి సంజీవయ్య, ఎస్ బి పి పట్టాభిరామారావు, పి తిమ్మారెడ్డిగారలు కూడా యీ సభలో పాల్గొన్నారు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులు, ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారలు ఈ సభలో పాల్గొనలేక పోయారు

కర్నూలుజిల్లాకాంగ్రెసుసంఘం

కర్నూలు, నవంబరు 2 కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం యీ నెల 11 వ తేదీ సాయంకాలం మూడు గంటలకు ఇక్కడి కాంగ్రెసు కార్యాలయ భవనంలో సమావేశ మవుతుంది తాలూకా కాంగ్రెసు సంఘాల అధ్యక్షు కార్యదర్శులతోపాటు, శ్రీయుతులు డి సంజీవయ్య, ఎస్ శంకరరెడ్డి, పి పి తిల రంగారెడ్డిగారలు కూడా సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానింపబడ్డారు సంస్థకు సంబంధించిన వ్యవహారాలతోపాటు రాజధానిసమస్య కూడా ఆ సమావేశంలో పరిశీలించ బడగలదు (స్వ. వి.)

కేవలం వదంతే

అల్లూరి సత్యనారాయణరాజు గారి ప్రకటన

కర్నూలు, నవంబరు 3: ప్రజా కాంగ్రెస్ అధ్యక్షు పదవికి మీరు కూడా ప్రయత్నిస్తున్నారన్న వదంతిని జనం అని ఆంధ్రపత్రికప్రత్యేక విలేఖరి అల్లూరి సత్యనారాయణరాజుగారిని ప్రశ్నించగా తనకు సంబంధించినంతవరకు అది కేవలం వదంతి మాత్రమే నని ఆయన సమాధానం చెప్పారు

విశాలాంధ్ర మహాసభ స్థాయిసంఘం

ఈనెల 14, 15 తేదీలలో హైదరాబాదులో సమావేశం

కర్నూలు, నవంబరు 3: విశాలాంధ్ర మహాసభ స్థాయిసంఘం సమావేశం హైదరాబాదులో నవంబరు 14, 15 తేదీలలో జరుగుతుందని అధ్యక్షుడు కాశీశ్వరరావు తెల్పుతున్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర హైదరాబాదు రాష్ట్రాల మంత్రుల వాయకులు పాల్గొంటారు (స్వ వి.)

రేడియో

గురువారం, నవంబర్ 5

విజయవాడ

ఉ 6-55 ప్రాతఃకాలం 7 తెలుగువ వా 7-15 ముద్రాసు (ఎ) వరె 7-30 ముద్రాసువరె 8 ఆంగ్లమువ వా

మ 1 ముద్రాసు (బి) వరె 1-30 ముద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా 1 50 తెలుగువ వా 4 వాద్య సంగీతం (రి)

సా 1 30 పి పి సుబ్బలక్ష్మి (గాత్రం) 6-15 ప్రాంత ప్రకటనలు, వాతావరణం 6 20 పలమనేరు సంజీవరావు కథనము (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువ వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం, గీతావళి చిత్రపు పత్యాదేవి, చిత్రపు కామేశ్వరి, 7-30 గానమధు (రి), 7-45 భూగోళవిజ్ఞానము, మూర్యుడు ((ప్రసంగం) 8 ఎస్ సంకటరావు వీణ 8 30 పి పి సుబ్బలక్ష్మి (గాత్రం) 9 ఆంగ్లమువ వా 9-15 గీతావళి చిత్రపు పత్యాదేవి చిత్రపు కామేశ్వరి

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 ప్రాతఃకాలం, 7 తిరువడిమడదూర్ పి. యస్ వీణప్రాణమిళ్లై వాద్యస్వరం, 7-15 తమిళమువ వార్తలు, 7-30 వీణప్రాణమిళ్లై వాద్యస్వరం, 8 ఆంగ్లమువ వార్తలు,

మ॥ 12-30 ఎ పి కోమల, 1 కుమారిమండలి దీపావళి పండుగల వినోద కార్యక్రమం, 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వార్తలు, 1-50 గానమంజరి (రి), 2 తమిళమువ వార్తలు, 2-10 మద్రాసు (బి) వరె, 4 మద్రాసు (బి) వరె, 4-30 పాశ్చాత్య సంగీతం (రి),

సా॥ 5-30 ఎ సుబ్బయ్య వయోలిన్, 6 ఆంగ్లమువ వార్తలు 6-15 కోటీశ్వరయ్యర్ కృతులు, యస్ రామనారాయణయ్యర్, 7-15 తమిళమువ వార్తలు, 7-30 కోదుకోషీగళ్ (తమిళప్రసంగం), 7-45 మద్రాసు (బి) వరె, 8-15 దీక్షితర్ కృతులు, 9 ఆంగ్లమువ వార్తలు, 9-15 'పెరమా' (ఆంగ్లప్రసంగం) పి బి పతి, 8-30 మద్రాసు (బి) వరె, 10 పాశ్చాత్య సంగీతం (రి),

మద్రాసు (బి)

ఉ॥ 6 55 మద్రాసు (ఎ) వరె 7-0 తెలుగువ వా॥ 7-15 ఉదయగానం (రి) 7-30 మద్రాసు (ఎ) వరె

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరె 1-0 ముత్తుస్వామి దీక్షితర్ కృతులు (రి) 1-30 ఆంగ్లమువ వా॥ 1-40 గీతమంజరి (రి) 1 50 తెలుగువ వా॥ 2-0 ధిల్లూరావిలయి విద్వాంసుడు 2-15 ఆర్ పద్మవీణ 4-0 వి శ్రీనివాస రాఘవన్ (గాత్రం) 4-30 మద్రాసు (ఎ) వరె 6-15 ఎస్ కే వేణువు (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగువ వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7-30 కోదుదృశ్యాలు ((ప్రసంగం) 7 45 దీవాళీగీతి (రి) 8 0 తమిళ జీవ జానపదగేయాలు 8 15 మద్రాసు (ఎ) వరె 9-30 తీలిక్కు శాలిని సంగీత రూపకం (తమిళం) యస్ యస్ కృష్ణన్, టి ఏ మధురం బృందం 10-0 శ్రోతలు కోరిన పాటలు (రి)

హైదరాబాదు

ఉ 6 55 ప్రభాత్ గీతి (రి) 7 తెలుగువ వా॥ 7-15 వ ఆంజనేయులు: వీణ, 7-45 ఎస్ బి రత్నం గీత్ ధిజన్, 8 ఆంగ్లమువ వా॥ 8-15 హిందీలో వా॥ 8 30 తారా చంద్రా వార్కర్: భజనాలు,

మ 12-30 పల్ మేల్ (రి) 12-50 మరాఠీలో వా॥ 1 శ్రీసంపార్, 1-45 గీత్ (రి) 1-50 తెలుగువ వా॥

సా 5-30 తారా చంద్రావర్కర్: ఆశా మేతు మ్రీ, 5-45 ఎస్ బి. రత్నం, 6 సా హిత్య కౌర్ అదుబ్, 6-30 తుంబీ (రి) 6-40 ప్రాచీన ప్రకటనలు, 6-45 గ్రామసీమ: కౌప పవనం, 7 తెలుగువ వా॥ 7-15 గ్రామసీమ, 7-45 కన్నడమువ వా॥ 8 హైదరాబాదు కేసారియా (ఉర్దూ ప్రసంగం) 8-15 జానకీప్రసాద్ బృందం: ధిజన్, 8-30 తారాచంద్రా వర్కర్: భజన్, 9 ఆంగ్లమువ వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9-30 పరిపర్తనం (నాటిక) రచన: యస్ కేశవస్వామి, 10 వ ఆంజనేయులు: వీణ.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 3:

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు పవరసు 1-8 ఎడ్వర్డుబొమ్మ సిల్వుటాప్సుతో పవా రు. 57-0-0

పెట్టాబంగారు తులం రు. 81-8-0

యూస బంగారు రు. 80-0-0

పీనుపెండి తులం100 కి రెడి 158-8-0

చిల్లర ధర రు. 1-9-0

వేరుశనగ:

(531 పౌ॥ 1-8 ఎస్సుకోస్తా గిడ్డంగులు మెసీస్- సిల్వుటాప్సుతో పవా) రు 142-145

వేరుశనగనూనె ఎస్సు సిల్లర్ విలో8% (500పౌ) రెడి చిల్లరధర రు. 800-803

పెంకాయనూనె (37½ పౌనుల కల) అంబుయార్కు రు. 81-12-9

ఎం ఎస్ బ్రాండ్ డబ్బా 81-12-9

రాజా బ్రాండ్ రు. 81-4-9

అముదం

500 పౌనుల కల బారుకు ఒకటికి తిరువత్తూరు రు. 800-0-0

కేలూరు జాపిటర్ (బ్రాండ్ 87½ పౌ. 23-0-9

పిలం లోటస్ బ్రాండ్ 87½ పౌ 23 8 9

పండదార

మెస్సిలో (110 పౌ) రు 48 8-9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(పల్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి సౌంకేతేం.)

హైదరాబాద్, నవంబరు 3:

బంగారం తు. 1-8	80-2-0
వెండి 100 తు	147-7-0
పసుపుపల్లా	105-128-0-0
పెసలు	84 8-0-87-0-0
కందులు	86-8-0-40-0-0
మినుములు	40-8-0-48-0-0
లంగలు	88-8-0-89
ఉలవలు	25-35-8-0
కందిపప్పు పెదది	52-0-0-58
కందిపప్పు చిన్నది	48 8-0 49
పెసరపప్పు	52-0 58
పెద శెనగపప్పు	68-66
మినప పప్పు	49 8 0, 57-4 0
ఆముదాలు	50-8-0-51
చింతపండు	95-0-0-148-0-0
మిర్చి	155-0-0-290-0-0
పసుములు	46--0-51
ధనియాలు	6-8-0-7-8-0
ఆవాలు	9-12-0-10-4-0
ఉల్లిగడ్డలు	80-0-0-55-0-0
నువ్వులు	62-8-0-85

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబరు 3: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి (100 తు)	151-5-0
బంగారం (1 తు)	80-9-0
వాయిదా	56-8-0
కలకత్తా ధరలు: —	151 8-0
81-4 0 వాయిదా	57 8-0

"శ్రీ శోభనాద్రీశా"
మీర్జాపూర్ స్టుడియోస్
సమర్పించు
ప్రథమ పౌరాణిక చిత్రం
'శాంత సక్కుబాయ్'
డైరెక్షన్:-చిత్రపు నారాయణమూర్తి, బి. ఏ.,
వివరములకు:
మీర్జాపూర్ స్టుడియోస్, మద్రాసు - 18.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.